


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

మన దేశానికి వున్న బలం యువత. మనకు వున్న ఆయుధం ఐ టీ. యువశక్తిని మరింత బాగా ప్రోత్సహించటం ద్వారా రామన్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించవచ్చు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# విద్యావంతులే మార్పుకు నాంది పలకాలి

**- సిబిఎన్ కనెక్ట్‌లో చంద్రబాబు నాయుడు**

**రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు అందరూ కలసిరావాలి**

**పట్టభద్రుల ఎన్నికలే మంచి అవకాశం**

**టిడిపి గెలుపుతో రాష్ట్ర పునర్నిర్మాణం**

**నా అనుభవంతో పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తా**

**ఇలాంటి పరిస్థితులు ఊహించి వుంటే నేను 'లా' చదివేవాడిని**

"సమాజంలో ఇలాంటి దారుణ పరిస్థితులను నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడు అందరూ కలిసి సమిష్టిగా రాష్ట్రాన్ని కాపాడు కోవాలి. అందుకు ఇప్పుడు జరుగుతున్న శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు మంచి అవకాశం. విద్యావంతులు అందరూ విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ఈ రాష్ట్ర పునర్నిర్మాణానికి నాంది పలకాలి" అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు



పిలుపునిచ్చారు. సిబిఎస్ కనెక్ట్ పేరుతో చంద్రబాబు శుక్రవారం సాయంత్రం వివిధ ప్రాంతాలలోని విద్యావంతులు, వైద్యులు, న్యాయవాదులు, అధ్యాపక, ఉపాధ్యాయులుతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానాలు చెప్పారు. చంద్రబాబు సమాధానాలు ఆయన మాటల్లోనే..

**ప్రశ్న:-** రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్న నేత మీరు. నేటి పాలనపై ఏమంటారు?- తేజస్వి

**చంద్రబాబు నాయుడు :** టెక్నాలజీ కారణంగా ప్రపంచం చాలా మారిపోయింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయా ప్రభుత్వాలు దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేసాయి. నేను ఎన్టీఆర్ వద్ద పని చేశాను. సుదీర్ఘ కాలం సీఎంగా పనిచేశాను. అయితే ఇంత దారుణమైన పాలన...ఇంత దారుణమైన సిఎంను ఎప్పుడూ చూడలేదు.

**ప్రశ్న:** 100 ఏళ్ల స్వాతంత్ర్యం నాటికి భారతదేశం ఎలా ఉంటుంది? మీ ఆలోచనలు.. సూచనలు ఏంటి?

**చంద్రబాబు నాయుడు :** వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంలో టెలికాం రంగంలో సంస్కరణలు తీసుకువచ్చాం. జాతీయ రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రణాళికలు అమలుచేశాం. స్వర్ణ చతుర్భుజి కార్యక్రమం ద్వారా రోడ్ల నిర్మాణం

IIలో

# జగన్ సీన్ అయిపోయింది. వచ్చేది టిడిపి ప్రభుత్వమే

**- నారా లోకేష్ వెల్లడి**



- **జగన్ పాలనలో అభివృద్ధి నిల్..గంజాయి ఫుల్**
- **జగన్ మోహన్ కాదు.. స్కామ్ మోహన్**
- **నాడు సన్ రైజ్ ఎపి..నేడు ఫినిష్ ఎపి**
- **మోటార్లకు మీటర్లు వృధా అని ప్రయాస్ సంస్థ తేల్చింది**

"జగన్ సీన్ అయిపోయింది. రాబోయేది టీడిపి ప్రభుత్వమే. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది టీడిపియే." అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు జగన్ చెత్త పాలనని ఉతికి ఆరేస్తున్నారు. అని విమర్శించారు. యువగళం పాదయాత్ర ద్వారా జగన్ కు ప్రజల భయాన్ని పరిచయం చేశామన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం సాయంత్రం మదనపల్లి లో భారీ బహిరంగ సభ జరిగింది. ఆ సభకు హాజరైన అశేష జనసందోహాన్ని ఉద్దేశించి లోకేష్ ప్రసంగిస్తూ సంక్షేమ పాలన అందిస్తాడని జగన్ కు ఒక్క ఛాన్స్ ఇస్తే జేసీబీ పాలన అందించాడని విమర్శించారు. ప్రజా వేదిక కూల్చివేతతో జగన్ జేసీబీ పాలన మొదలైందన్నారు. చంద్రబాబు పాలనలో సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్, జగన్ పాలనలో ఫినిష్ ఆంధ్రప్రదేశ్ అని లోకేష్ విమర్శించారు. చంద్రబాబు హయాంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా నడిచాయని చెప్పారు. ప్రస్తుతం జగన్ పాలన అభివృద్ధి నిల్, గంజాయి ఫుల్ అనే రీతిలో వున్నదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పాలనలో కియా, జగన్ పాలనలో ఫిష్ ఆంధ్రా, చికెన్ ఆంధ్రా, మటన్ ఆంధ్రా.



టిడిపిలో చేరిన మదనపల్లి వైసిపి ఎమ్మెల్యే సోదరుడు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా. బహిరంగ సభలో పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నారా లోకేష్

అవి కూడా తెరిచిన 6 నెలల్లోనే 99 శాతం మూతపడ్డాయన్నారు. చంద్రబాబు పాలనలో అన్న క్యాంటిన్, పెళ్లి కానుక, పండుగ కానుక, విదేశీ విద్య, జగన్ పాలనలో బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్.

చంద్రబాబు గారి పాలనలో రాష్ట్రం పెట్టుబడుల్లో నంబర్1, ఉద్యోగాల కల్పన లో నంబర్ 1.

IIIలో




# వివేకా హత్యపై ఇంకా బుకాయింపులు ఎందుకు?

**- టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

- **హత్యతో సంబంధం లేకుంటే కంగారెందుకు?**
- **గుగుల్ టేకౌట్ అనేది ఆథంటికేటెడ్ రికార్డు**
- **రాజీనామాలు ఎప్పుడు రాచమల్లూ ?**
- **హూ కిల్డ్ బాబాయ్.. ప్రజలకు అర్థమైంది**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయ్ అయిన వివేకానంద రెడ్డిని హత్యచేసింది ఎవరు? హత్యతో జగన్ సోదరుడు అవినాశ్ రెడ్డికి సంబంధంలేదా? హత్య అనంతరం ఆధారాలు చెరిపేసింది ఎవరు? హత్యజరిగిన రాత్రి ముఖ్యమంత్రి, వారి సతీమణిల సహాయకుల ఫోన్ లద్వారా, అవినాశ్ రెడ్డి జగన్ దంపతులతో మాట్లాడింది నిజమా, కాదా? ఇన్ని ప్రశ్నలు వాటి సమాధానాలు కళ్లముందు కనిపిస్తున్నా, ఇంకా ఏమీ తెలియనట్టు బుకాయింపులేమిటని టీడీపీ పొలిట్



బ్యూరోసభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు.

IVలో

చైతన్యరథం

# మదనపల్లిలో యువనేతకు బ్రహ్మరథం

జనసంద్రంగా మారిన మదనపల్లి వీధులు - అడుగడుగునా హారతులతో మహిళల నీరాజనాలు - తంబళ్లపల్లి నియోజకవర్గంలో ప్రవేశించిన యువగళం





పోరాటాల పురిటిగడ్డ మదనపల్లిలో యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. యువగళం పాదయాత్ర 40వరోజు మదనపల్లి శివారు దేవతానగర్ నుంచి ప్రారంభమై పట్టణ వీధుల గుండా సాగింది. యువనేతకు అడుగడుగునా మదనపల్లి ప్రజలు స్వాగతం పలికారు. అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్న లోకేష్ కు కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. సీటీఎం రోడ్, టౌన్ బ్యాంక్ సర్కిల్, జెఎమ్సీ చర్చి సెంటర్, బెంగళూరు బస్టాండ్ సెంటర్లో గజమాలతో యువనేతకు స్వాగతం పలికారు. యువనేత రాక



సందర్భంగా బాణాసంచా మోతలు, డప్పుల శబ్ధాలతో యువతీయువకులు హోరెత్తించారు. యువనేత పాదయాత్ర సమయంలో మదనపల్లి ప్రజలు భవనాలపై నిలబడి చేతులు ఊపుతూ సంఘీభావం తెలిపారు. మదనపల్లి రోడ్లన్నీ కిటకిటలాడాయి. బస్టాండ్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే షాజహాన్ లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. దారి పొడవునా కార్యకర్తలు, నాయకులు, మహిళలు పూలు చల్లుతూ యువనేతపై అభిమాన వర్షం కురిపించారు. మదనపల్లి నియోజకవర్గంలో రెండురోజులపాటు దిగ్విజయంగా సాగిన లోకేష్ యువగళం పాదయాత్ర శుక్రవారం



సాయంత్రం తంబళ్లపల్లి నియోజకవర్గంలోకి ప్రవేశించింది. తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు యువనేతకు అపూర్వస్వాగతం పలికారు.

యువనేత పాదయాత్రలో వ్యక్తమైన సమస్యలు:

జీతాల పెంపుపై స్పందించడం లేదు

-బీ.అమ్ములు, ఆర్టీసీ కాంప్లెక్స్ స్వీపర్

ఆర్టీసీ కాంప్లెక్స్ లో 20 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగం చేస్తున్నా. ప్రస్తుతం నెలకు రూ.8.500 జీతంగా ఇస్తున్నారు. అద్దె ఇంట్లో ఉంటూ




కుటుంబాన్ని పోషించుకోవాలంటే కష్టంగా ఉంది. ఈ ప్రభుత్వం సెంటు స్థలం ఇచ్చింది..కానీ పునాదికే లక్షన్నర ఖర్చు అయింది. మేము ఇళ్లు ఎలా నిర్మించుకోవాలి మమ్మల్ని పర్మినెంట్ చేయడంతోపాటు ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించాలి.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదు

-కె.వీణ, అంగన్వాడీ, ఈశ్వరమ్మకాలనీ

అంగన్వాడీ ఉద్యోగం చేస్తున్నందుకు నాకు రూ.10 వేల జీతం వస్తోంది. కానీ సంక్షేమ పథకాలు నిలిపేశారు. నా



కూతురుకు అమ్మఒడి ఒక యేడాది ఇచ్చి..తర్వాత నిలిపేశారు. పై చదువులకు వెళ్లే మా బిడ్డలకు అంగన్వాడీ పోస్టును సాకుగా చూపి ఫీజు రీయింబర్స్ ఇవ్వడం లేదు. చాలచాలని జీతంతో నెట్టుకొస్తున్న తమను పథకాలకు దూరం చేయడం అన్యాయం. మేమేమైనా పర్మినెంట్ ఉద్యోగులమా? కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలి?













# విద్యావంతులే మార్పుకు నాంది పలకాలి







(మొదటిపేజీ తరువాయి)
చేపట్టాం. దీంతో ఉత్తమ ఫలితాలు వచ్చాయి. ఇదే సమయంలో టెక్నాలజీ రంగంలో, ఫార్మా రంగంలో వచ్చిన మార్పులను గమనించి నాడు ప్రోత్సహించాం. మరో 25 ఏళ్లలో 100 ఏళ్ల స్వాతంత్ర్య దేశంగా సంబరాలు చేసుకుంటాం. మన దేశానికి ఉన్న బలం యువత. మనకు ఉన్న ఆయుధం ఐటీ. యువశక్తిని మరింత బాగా ప్రోత్సహించడం ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించవచ్చు.

ప్రశ్న:-ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రతకు ప్రభుత్వ పరంగా మీరు అధికారంలోకి వచ్చిన తరువాత సాయం చేయగలరా?

చంద్రబాబు నాయుడు : పిల్లల జీవితాలు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. నాకు చిన్నప్పుడు మా టీచర్ల ప్రోత్సాహం ఉండేది. అయితే గతంలో టీచర్ల బదిలీల కోసం రాజకీయ నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగే విధానం అమలులో ఉండేది. దీనికి స్వస్తి పలికి ఉమ్మడి ఎపిలో నిర్ణయాలు తీసుకున్నాను. ఆన్లైన్ విధానంలో టీచర్ల బదిలీల ప్రక్రియ చేపట్టాను. ఉద్యోగస్తులు అంటే ప్రభుత్వంలో భాగస్వాములు అని వారిని నేను గౌరవించాను. జీతాల విషయంలో న్యాయం చేశాను. అయితే ఇప్పుడు టీచర్లను బ్రాందీ షాపుల వద్ద పెడుతున్నారు. చాలా విధాలుగా ప్రభుత్వం టీచర్లను అవమానిస్తోంది. కరోనా సమయంలో ప్రైవేటు టీచర్ల జీవితాలు మరింత దుర్భరంగా మారాయి. ప్రభుత్వ టీచర్లతో పాటు ప్రైవేటు రంగ టీచర్లు, విద్యా సంస్థలు చాలా కీలకం. అందుకే నేను ప్రైవేటు విద్యా సంస్థలను కూడా ప్రోత్సహించాను. దీంతో డబ్బున్న వారు చదువుకున్నారు.

ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో గ్రాడ్యుయేట్లను, టీచర్లను ప్రభుత్వం ప్రలోభాలకు గురిచేస్తుంది. టీచర్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన డిఎలు, ఇతర నిధులు ఇవ్వకుండా.....తమ అక్రమ సంపాదనతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు. టీచర్లు చాలా చైతన్యంతో ఉండాలి...పొరపాటున వైసీపీని గెలిపిస్తే మరింత తీవ్రంగా నష్టపోతారు. ప్రైవేటు టీచర్ల కోసం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాం. 2024లో వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోవడానికి రేపు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు నాంది కావాలి. విద్యావంతులు చైతన్యంతో వ్యవహరించకపోతే రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరు.

ప్రశ్న:-పేదలకు న్యాయం అందడంలో చాలా జాప్యం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం న్యాయ వ్యవస్థను అవహేళన చేస్తుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయ వ్యవస్థ విషయంలో మీ ఆలోచనలు ఏంటి?

చంద్రబాబు నాయుడు : ప్రజాస్వామ్యంలో చట్టసభలు, అధికార వ్యవస్థ, మీడియా వ్యవస్థలతో పాటు న్యాయ వ్యవస్థ ఉన్నాయి. నేరస్తుడైన వ్యక్తి సీఎంగా ఉన్నప్పుడు సమాజంలో చాలా సమస్యలు వస్తాయి. సుప్రీంకోర్టు డైరెక్షన్ ను రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా ప్రభుత్వం హరిస్తోంది. ఈ ప్రభుత్వం వేల కొద్దీ కోర్టు ధిక్కరణ కేసులు ఎదుర్కొంటుంది. ప్రజాస్వామ్యయుతంగా పనిచేసే ప్రభుత్వం వస్తే సమస్యలు తొలగిపోతాయి. న్యాయవాదులకు ఆర్థిక భద్రత, ఇంటి స్థలాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ తరహా ప్రణాళికలు అమలు చేస్తాం. జగన్ సొంత కేసులు వాదించిన న్యాయవాదులకు ఇప్పుడు కోట్లు చెల్లించి ప్రభుత్వ కేసులు అప్పగిస్తున్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటున్నామంటే దానికి కారణం న్యాయవ్యవస్థ అని నేను నమ్ముతున్నాను.

ప్రశ్న:-మీ కాలేజ్ డేస్ లో మీకు బాగా గుర్తున్న విషయాలు ఏంటి?

చంద్రబాబు నాయుడు: నేను క్లాస్ రూం కంటే సైకిల్ స్టాండ్ వద్దనే ఎక్కువగా ఉండేవాడిని. గొడవలు, అల్లరి ఉండేది. నాడు విద్యార్థి రాజకీయాల్లో ఉన్నాను. విద్యార్థిగా ఉన్న నన్ను రాజకీయాల్లో గెలిపించారు. నా ప్రచారం యూనివర్సిటీ నుంచే మొదలు పెట్టేవాడిని. ఆ మంచి రోజులు నాకు ఇంకా గుర్తున్నాయి.

ప్రశ్న:-పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సహాయం అందేలా మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తారు?

చంద్రబాబు నాయుడు : వైద్య రంగంలో పెను మార్పులు వచ్చాయి. నాడు గుండె ఆపరేషన్ కోసం ఎన్టీఆర్ అమెరికా వెళ్లారు. ఇప్పుడు అక్కడి కంటే ఎక్కువ వసతులు మన దగ్గర ఉన్నాయి. నాడు హైదరాబాద్ లో నిమ్స్ ను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. ప్రపంచానికి కరోనా వ్యాక్సిన్ ఇచ్చిన జినోమ్ వ్యాలీ ఏర్పాటు అయ్యింది తెలుగుదేశం ప్రభుత్వంలోనే. 2014 తర్వాత వైద్య పరంగా అనేక పథకాలు తీసుకువచ్చాం. పిల్లలకు, స్త్రీలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాం. నేడు ఈ ప్రభుత్వం అమ్ముతున్న నాణ్యత లేని లిక్కర్ ద్వారా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. రోగాల బారిన పడుతున్నారు. నాడు హ్యాపీ సండే అని, మారథాన్ లు అని పెట్టాం. ఇవన్నీ ఆరోగ్య రక్షణ కోసమే పెట్టాం. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదల ఆరోగ్యానికి మరింత ప్రాధాన్యం ఇస్తాం.

ప్రశ్న:-రాష్ట్రంలో లాయర్ వృత్తి చేపట్టే వారి సంఖ్య తగ్గుతుంది. దీనిపై మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి ప్రణాళికలు చేస్తారు?

చంద్రబాబు నాయుడు : లాయర్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే సమాజానికి మంచిది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత లిటిగేషన్ లు, సమస్యలు పెరిగిపోయాయి. నాడు హైదరాబాద్ లో నల్సార్ యూనివర్సిటీ తీసుకువచ్చాం. ఇప్పుడు అది దేశంలో అత్యుత్తమ సంస్థగా ఉంది. లాయర్ల సంక్షేమం కోసం కూడా అధికారంలోకి వచ్చిన తరువాత దృష్టిపెడతాం.

ప్రశ్న:-మీరు విద్యార్థి రాజకీయాల నుంచి వచ్చారు. నాడు విద్యార్థిగా ఉన్న మీకు లా చదవాలి అని ఎప్పుడూ అనిపించలేదా? ప్రభుత్వం అడ్వకేట్లకు ఇచ్చే సాయం అరకొరగా ఉంది. మీరు వచ్చాక ఏం చేస్తారు?

చంద్రబాబు నాయుడు : ఇలాంటి ప్రభుత్వం వస్తుంది అనుకుని ఉంటే నేను అప్పట్లో లా చేసేవాడిని. ఇదొక విధ్వంసకర ప్రభుత్వం. నేను పోలీసు వ్యవస్థను ప్రజల రక్షణ కోసం పనిచేయించాను. కానీ ఇప్పుడు పోలీసు వ్యవస్థను ప్రజలను ఇబ్బంది పెట్టడానికి, వేధించడానికి ఉపయోగిస్తున్నారు. నాకు నేను ఎంఏ ఎకనమిక్స్ చేశాను. అందుకేనేమో సంపద సృష్టిలో నేను ముందు ఉన్నాను అనుకుంటున్నాను. నాకున్న అనుభవంతో పేదరికం లేని సమాజం కోసం పనిచేస్తాం. దానికి మీ అందరి సహకారం కావాలి.

ప్రశ్న:- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా బోగస్ ఓట్లు వచ్చాయి. సాధారణ ఎన్నికల్లో మాదిరిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఓట్లను కొంటున్నారు. దీన్ని ఎలా చూడాలి?

చంద్రబాబు నాయుడు : చదువుకున్న వ్యక్తులు మార్పుకు నాంది పలకాలి. 25 ఏళ్ల క్రితం బాగా చదువుకోమని చెప్పాను...అందుకు గాను ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాము. చదువుకున్న వారి కోసం ఉద్యోగాలు ఇవ్వడానికి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాను. ఇలా పాలసీలతో ముందుకు పోయాం. ఇదే ఆలోచనతో అమరావతి రాజధానిగా తలపెట్టాను. దేశంలో ఫ్యూచరిస్టిక్ నగరాల్లో అమరావతి కూడా ఉందని ప్రముఖ మ్యాగజైన్ తెలిపింది. పోలవరం గోదాట్లో కలిసింది. ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఎన్నికలు వచ్చాయి. దీంతో అనేక బోగస్ ఓట్లు చేర్చారు. తిరుపతిలో వైసీపీ కార్యాలయ అడ్రస్ లో 36 ఓట్లు క్రియేట్ చేసారు. డిగ్రీ లేని వారిని కూడా పట్టభద్ర ఓటర్లుగా చేర్చారు. ఇలా 30 శాతం దొంగ ఓట్లు చేర్చారు. ఇలాంటి వారిని ఏమనాలి? అన్ని రాజకీయ పార్టీలు దీన్ని ప్రశ్నించినా లెక్కపెట్టడం లేదు. దొంగ సారా కేసులో ఉన్న వ్యక్తిని వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టారు. బోగస్ ఓట్లను మనం ఎదిరించకపోతే ఎలా? ఈ సమయంలో పట్టభద్రులు, టీచర్లు ఆలోచన చేయాలి. 2024 ఎన్నికలకు ఈ ఎన్నికలు నాంది. దొంగ ఓట్లు వేసే వారి భరతం పట్టాలి. దొంగ ఓటు నమోదు, దొంగ ఓటు వేయడం కూడా నేరం. వీరితో పాటు దొంగ డిగ్రీ పట్టాతో ఓట్లు ఇచ్చిన బిఎల్ఓ సహా అందరిపై చర్యలు తీసుకోవాలి. రేపు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి. ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పకపోతే అడ్డు అదుపు ఉండదు. వైసీపీ ఎవరూ ఓటు వేయవద్దు. పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసుకున్న తరువాత రెండో ప్రాధాన్య ఓటు పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలి అని కోరుతున్నా. ఇదే సమయంలో పిడిఎఫ్ కు ఓటు వేసిన వారు.....తమ రెండవ ప్రాధాన్య ఓటు టీడీపీకి వేయాలి అని కోరుతున్నా. స్కూళ్లకు వెళ్లి టీచర్లకు రూ.5 వేలు ఇచ్చి ఓట్లు కొంటున్నారు. ఇది నీచమైన పని. అందుకే మనస్సాక్షితో ఆలోచన చేయండి. నా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా, పార్టీ జెండా ఉంటాయి. ఈ జెండాల స్ఫూర్తితో చెపుతున్నా, వైసీపీని ఓడించండి.

ప్రశ్న:- రాష్ట్రంలో పెట్టుబడులు లేక...నిరుద్యోగం పెరిగిపోయింది? దీనికి పరిష్కారం ఏంటి?

చంద్రబాబు నాయుడు : నాడు అనంతపురానికి కియా మోటార్స్ తీసుకువచ్చాం. దీంతో అక్కడ అభివృద్ధి జరిగింది. ఇదే జిల్లాకు సాగునీరు ఇచ్చాం. దీంతో వ్యవసాయం పెరిగి...భూమి విలువ పెరిగింది. అయితే నేడు వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త పరిశ్రమలు, కొత్త పెట్టుబడులు రాకపోగా, ఇక్కడ ఉన్న పరిశ్రమలు కూడా రాష్ట్రం విడిచి వెళ్లి పోయాయి. రాష్ట్రాన్ని సెటిల్మెంట్ రాష్ట్రంగా మార్చారు. దశాబ్దాల పాటు కష్టపడి సంపాదించుకున్న ఆస్తిని మెడపై కత్తి పెట్టి రాయించుకుంటున్నారు. పోర్టులు, భూములు, ఆస్తులు ఈ ప్రభుత్వ సెటిల్మెంట్లో పోతున్నాయి. ఎప్పుడూ బయటకు చెప్పని పారిశ్రామిక వేత్తలు కూడా ....ఈ సీఎంను చూసి మళ్లీ ఈ రాష్ట్రానికి రాము అని చెపుతున్నారు. ఇవన్నీ వాస్తవాలు. ఇండస్ట్రీలు రాకపోతే పిల్లలకు ఉద్యోగాలు రావు. ఇలాంటి దుర్మార్గులు ఉంటే ఎవరూ పెట్టుబడులు పెట్టరు. 2029 నాటికి భారతదేశంలో ఏపీ నెంబర్ 1 రాష్ట్రం అయ్యేలా విజన్ ఇచ్చాను. అనేక వనరులు ఉన్న రాష్ట్రం మన రాష్ట్రం. సక్రమంగా వినియోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. అయితే చిన్న లోటు ఉంది. సమాజం లో కులంపై ఎక్కువ శ్రద్ధ పెట్టడం వల్ల నష్టపోతున్నామా అనేది ఆలోచించుకోవాలి. తప్పుడు మాటలు నమ్మి మోసపోతున్నామా అని ఆలోచన చేయాలి. ప్రజల్లో చైతన్యంతో వీటిలో మార్పు తీసుకురావాలి.

చివరిగా అందరికీ ఒక విన్నపం. రేపు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలి. టీడీపీ, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్య ఓట్ల బదిలీ జరగాలి. రెండో ప్రాధాన్య ఓటు పరస్పరం బదిలీ అవ్వాలి. ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దు అని ఓటర్లను కోరుతున్నాను. వైసీపీని ఓడించాలని కోరుతున్నాను.

# జగన్ సీన్ అయిపోయింది. వచ్చేది టిడిపి ప్రభుత్వమే

(మొదటిపేజి తరువాయి)

అగ్రికల్చర్ గ్రోత్ లో నంబర్ 1. జగన్ పాలనలో అప్పుల్లో నంబర్1. పెట్రోల్. డీజిల్ ధరల్లో నంబర్1. నిత్యావసర సరుకుల ధరల్లో నంబర్1. చెత్త పన్నులో నంబర్1. ఆర్టీసీ ఛార్జీల పెంపులో నంబర్ 1. ఇంటి పన్నులో నంబర్1.అని లోకేష్ వివరించారు. జగన్ ఇచ్చే ప్రతి స్కీం లోనూ ఒక స్కాం ఉంటుంది. ప్రతి హామీ లోనూ ఒక స్కాం ఉంటుంది.అని చెప్పారు. అందుకే ఆయన్ని నేను జగన్ మోహన్ అని కాకుండా స్కామ్ మోహన్ అని పిలుస్తానన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ ఎత్తేసాడు. విద్యా దీవెన, వసతి దీవెన డబ్బులు సరిగ్గా వెయ్యడు ఎందుకో తెలుసా పిల్లలంతా చదువుకోని పాస్ అయ్యి సర్టిఫికెట్లు తీసుకుంటే ఉద్యోగాలు కల్పించాలి. ఈయన మొహం చూసి కంపెనీలు రావు. ఇదే విద్యా దీవెన. వసతి దీవెన వెనుక స్కామ్ అని పేర్కొన్నారు. యువతను మోసం చేసాడు. 2.30 ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రతి ఏడాది 6500 పోలీసు ఉద్యోగాలు. మెగా డీఎస్సీ. ఏది అమలు కాలేదని పేర్కొన్నారు.

**ఏటా నోటిఫికేషన్**

టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. నిరుద్యోగ భృతి మళ్లీ ప్రారంభిస్తాం అని లోకేష్ వెల్లడించారు. 45 ఏళ్లకే బీసీ.ఎస్సీ.ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి పెన్షన్ అన్నాడు. మద్యపాన నిషేధం. దిశ చట్టం అన్నాడు. ఒక్క హామీ నెరవేర్చకపోగా మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25 వేల కోట్లు అప్పు తెచ్చాడు అని విమర్శించారు. మోటార్లకు మీటర్లు పెట్టడం వలన వృధా తప్ప ఆదా లేదని ప్రయూస్ అనే సంస్థ తేల్చేసింది. రూ. 6500 కోట్ల ప్రజాధనం వృధా తప్ప ఉపయోగం ఏమిలేదు. మీటర్లు రైతుల పాలిట ఉరి తాళ్ళుగా మారబోతున్నాయి అని హెచ్చరించారు. రైతులకు భరోసా 13.500 ఇస్తా అన్నాడు. ఇస్తుంది 7.500 అంటే 6 వేలు స్కామ్. ఒక్కో రైతుకి 30 వేలు నష్టం అని చెప్పారు. వృద్ధులకు ఒకే సారి మూడు వేల పెన్షన్ అన్నాడు. కానీ ఏడాదికి రూ.250 మాత్రమే పెంచాడు. ఇందులో స్కామ్ ఎంతో తెలుసా? ఒక్కో అవ్వా. తాత నుండి జగన్ కొట్టేసిన డబ్బు 18000 వేలు అని తెలిపారు. పేదలకి ఇళ్లు పేరుతో స్థలాలు కొనడం. చదును చెయ్యడం, పట్టాలు అమ్ముకోవడం ద్వారా వైసిపి నేతలు 25 వేల కోట్లు కొట్టేశారని ఆరోపించారు.

**మైనారిటీలకు వెన్నుపోటు**

జగన్ పాలనలో మైనార్టీలకు జరిగిన న్యాయం ఏంటో ఒక్క సారి ఆలోచించండి. మైనార్టీలకు వెన్నుపోటు పొడిచింది జగన్. స్కామ్ మోహన్ మైనార్టీ కార్పోరేషన్ ద్వారా ఒక్క రూపాయి లోన్ వచ్చిన వారు ఎవరైనా ఉన్నారా?

అని లోకేష్ ప్రశ్నించారు. రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య పథకాలు రద్దు. మసీదు. ఈద్గాల అభివృద్ధి కి నిధులు కేటాయించడం లేదన్నారు. రాష్ట్ర చరిత్ర లో ఎప్పుడూ ముస్లింలపై ఇన్ని దాడులు జరగలేదన్నారు. అబ్దుల్ సలాం, ఇబ్రహీం, మిస్బా, హాజిరా. ఇన్ని ఘటనలు జరిగినా జగన్ కనీసం ఒక్క కేసులో కూడా వైసిపి నాయకుల పై చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చి, జగన్ మోసం చేసాడని. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. "మదనపల్లి అధికారిక ఎమ్మెల్యే నవాజ్ బాషా. అనధికారిక ఎమ్మెల్యేలు పాపాల పెద్దిరెడ్డి. ఆయన తమ్ముడు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథరెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిలు నలుగురూ మదనపల్లె ప్రజలపై పెత్తనం చెలాయిస్తూ దోచుకుంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే నవాజ్ బాష తన బినామీలను అడ్డుపెట్టుకుని పట్టణంలోని బెంగళూరు బస్టాండు, కదిరి రోడ్డులోని వక్ఫ్ బోర్డు పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ ల నుంచి ప్రతినెలా ఐదు లక్షల రూపాయల అద్దె వసూలు చేసి తన సొంతానికి వాడుకుంటున్నారు. నాలుగేళ్లలో రెండున్నర కోట్లు రూపాయలు ఆయన కాజేశారని చెప్పారు. జామియా మసీదు, జామియా టిప్పు సుల్తాన్ మసీదు ఖాతాల్లోని 23 లక్షల రూపాయలను ఎమ్మెల్యే సొంతానికి మళ్లించుకున్నారని ఆరోపించారు.



మదనపల్లి పట్టణంలో ఎవరు లే ఔట్లు వేయాలన్నా ఎమ్మెల్యే నవాజ్ బాష అనుమతి తీసుకోవాలి. ఆ లేఔట్లలో ఎమ్మెల్యేకు స్థలం ఇవ్వడంతోపాటు పది లక్షల రూపాయలు కప్పం కట్టాలన్నారు. ఎమ్మెల్యే నవాజ్ భాష కరోనా సమయంలో బంగారు దుకాణాలు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాల నుంచి 4 కోట్ల రూపాయలు వసూలు చేశారు. ఆ డబ్బులతో పేదలకు నిత్యావసర సరకులు పంచుతానని చెప్పి మొత్తం డబ్బులు ఎమ్మెల్యే నవాజ్ బాషనే జేబులోనే వేసుకున్నారని చెప్పారు. వలసపల్లి దగ్గర జ్యూస్ ఫ్యాక్టరీకి చెందిన మూడు ఎకరాల భూమిని లారీ ఓనర్స్ అసోసియేషన్ పేరు చెప్పి ఎమ్మెల్యే నవాజ్ బాష తన బినామీల ద్వారా 12 కోట్ల రూపాయల విలువైన భూమిని లాక్కున్నారన్నారు. బసినికొండ రోడ్డులో అగ్గిపెట్ట పరిశ్రమ కార్మికులకు చెందిన 20 కోట్ల రూపాయల విలువైన రెండు ఎకరాల భూమిని ఎమ్మెల్యే నవాజ్ భాష ఆక్రమించుకున్నారు.

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిమ్మనపల్లి మండలంలోని బాహుదా నది నుంచి రోజూ 50 టిప్పర్లలో ఇసుకను బెంగళూరుకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇలా మంత్రి పెద్దిరెడ్డి ఒక మండలంలో ఇసుక అక్రమ రవాణా ద్వారా రోజుకు 50 లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. మదనపల్లి నియోజకవర్గంలో క్వారీలకు అనుమతులు రావాలంటే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి 50 శాతం కమీషన్ ఇవ్వాల్సిందే. ఆయనకు కమీషన్ ఇచ్చుకోలేక దాదాపు 20 క్వారీలు మూతపడ్డాయి. దీంతో వందలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. అని లోకేష్ ఆరోపించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ్ముడు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ రెడ్డి విద్యుత్తు కార్మికులకు చెందిన ఐదు ఎకరాల భూమిని బలవంతంగా రాయించుకున్నారు. ఇలా 30 కోట్ల రూపాయల విలువైన భూమిని పోలీసుల ద్వారా బెదిరించి కార్మికుల నుంచి లాక్కున్నారన్నారు. ఎంతో చరిత్ర ఉన్న బిటీ కళాశాల ఆస్తులపై రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కన్ను పడింది. 43 ఎకరాల భూములను ఆయన కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

**మదనపల్లి నియోజకవర్గ సమస్యలు**

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కొడుకు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఎక్కడ తాము ఒక జిల్లాకే పరిమితమవుతామో అనే స్వార్థంతో మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయడానికి ఒప్పుకోలేదు. ఇక్కడ ప్రజలు ఎన్ని పోరాటాలు చేసినా స్థానిక ఎమ్మెల్యే నవాజ్ భాషకు చీమ కుట్టినట్టైనా లేదు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మదనపల్లె కేంద్రంగా పీలేరు, పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లెను కలిపి జిల్లాగా చేసి మీ ఎన్నో ఏళ్ల కలను తెలుగుదేశం పార్టీ నెరవేరుస్తుందని హామీ ఇస్తున్నాఅని లోకేష్ వెల్లడించారు. మదనపల్లె పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులు ఇస్తామన్నారు. మదనపల్లె పట్టణంలో ప్రజలకు నీటి ఇబ్బంది ఉండకూడదని తెలుగుదేశం హయాంలో హంద్రీనీవా కాలువలోని 59వ ప్యాకేజ్, చిప్పిలి, గుంటివారిపల్లి ఎస్ ఎస్ ట్యాంక్ నిర్మాణాలకు కలిపి 180 కోట్ల రూపాయలు మంజూరు చేశాం. ఎస్ఎస్ ట్యాంక్ ల పనులు 90 శాతం పూర్తి చేశాం. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత 10 శాతం పనులు చేయలేకపోయింది. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు మంజూరు చేసి పెండింగ్ పనులు పూర్తి చేసి పట్టణంలో తాగునీటి సమస్య అన్నదే లేకుండా చూస్తాం.అని హామీ ఇచ్చారు. మదనపల్లి పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో దాదాపు 20 వేల మగ్గాలు ఉన్నాయి. వీటిపై దాదాపు 60 వేల మంది ఆధారపడ్డారు. ఇక్కడి కార్మికులు ఎంతో నాణ్యతతో చీరలు నేస్తున్నప్పటికీ కష్టానికి తగిన రేటు లభించడం లేదు. ఇక్కడ నేసిన చీరలకే బ్రాండ్ వేసి ఇతర ప్రాంతాల్లో రెండు మూడు రెట్లు ఎక్కువ ధరకు వ్యాపారులు అమ్ముతున్నారు. కంచి. ధర్మవరం పట్టులా మాకూ ఒక బ్రాండ్ కావాలని మీరు కోరుతున్నారు. నీరుగట్టువారి పల్లె పట్టుకు బ్రాండ్ లేకపోవడంతో మీ కష్టానికి ఫలితం ఉండటం లేదు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పట్టుకు ఒక బ్రాండ్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం అని చెప్పారు. చేనేత కార్మికులకు నేతన్న నేస్తం కింద 24వేల రూపాయలు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. మన నీరుగట్టువారిపల్లెలోని 10 శాతం కార్మికులకు కూడా ఈ సాయం అందడం లేదన్నారు. పవర్ లూమ్స్ కి 500 యూనిట్లు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తాం. గ్రామాల్లో హౌస్ కం షెడ్స్. పట్టణాల్లో టిడ్కో ఇల్లు. కామన్ వర్కింగ్ షెడ్స్ ఏర్పాటు చేస్తాం. అని చెప్పారు. మన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేనేత కార్మికులకు వ్యాపారం చేసుకోవడానికి 30 శాతం సబ్సిడీ పైన రెండు లక్షల రూపాయల నుంచి మూడు లక్షల రూపాయలు రుణాలు ఇచ్చాం. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కరికి కూడా రుణం ఇవ్వలేదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా కార్డు ఇచ్చాం. ఈ ప్రభుత్వం మాత్రం నేతన్నలను పట్టించుకోవడం లేదని చెప్పారు. కరెంటు ఛార్జీలు కూడా చేనేత కార్మికులకు భారంగా మారాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష నాయకుడి హోదాలో మన మదనపల్లె పట్టణానికి సమీపంలోని సీటీఎంలో చేనేత కార్మికులతో సమావేశమయ్యారు. అప్పుడు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకూ నెరవేర్చలేదు. దీంతో నేతన్నలు కమర్షియల్ రేటు ప్రకారం విద్యుత్తు ఛార్జీలు చెల్లిస్తున్నారు అని చెప్పారు. హంద్రీనీవా పనులు పూర్తిచేసి మదనపల్లెకు తెలుగుదేశం హయాంలోనే కృష్ణా జలాలు అందించాం. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లలో రెండుసార్లు నామమాత్రంగా నీళ్లు అందించింది. ఈ సంవత్సరం అది కూడా ఇవ్వలేదన్నారు.

**టొమాటో మార్కెట్ ని దత్తత తీసుకుంటా**

నేను మదనపల్లి టమాట మార్కెట్ ని దత్తత తీసుకుంటాను. ఇక్కడ కోల్డ్ స్టోరేజ్. ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. అని లోకేష్ వెల్లడించారు. ఆసియాలోని అతిపెద్ద టమాట మార్కెట్ మన మదనపల్లిలోనే ఉంది. ఇక్కడ గిట్టుబాటు ధరలు లభించక రైతులు రోడ్డుపైనే, పొలాల్లోనే పంటను వదిలేస్తున్నారు. అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క బుట్ట టమాట కూడా రోడ్డు మీద పారబోసే పరిస్థితి రాకుండా చూడటం నా బాధ్యత అని చెప్పారు. టమాట ఎక్కువగా పండించే ఉమ్మడి చిత్తూరు. అనంతపురం రైతులకు లాభం చేకూర్చేలా టమాట వాల్యూ చైన్ ప్రాజెక్టు తీసుకురావాలని నాటి టిడిపి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వాటా 70 కోట్లు. కేంద్రం వాటా 40 కోట్లు అని వివరించారు. టమాట రైతుల పెట్టుబడి తగ్గించడం దగ్గర నుండి గిట్టుబాటు ధర వరకూ ప్రభుత్వ సాయం అందాలి అనేది అ ముఖ్య ఉద్దేశమన్నారు. కానీ వైసిపి ప్రభుత్వం దానిని అటక ఎక్కించిందని చెప్పారు. పాపాల మిథున్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తున్నా ఎవరి హయాంలో జిల్లా అభివృద్ధి చెందిందో చర్చకు నేను సిద్ధం. రేపు తంబళ్లపల్లెలో ఉంటా పాపాల మిథున్ రెడ్డి వస్తే చర్చకు నేను సిద్ధం అని సవాల్ చేశారు. టిడిపి హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు కంపెనీలు తెచ్చి ఉద్యోగాలు కల్పించింది. సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేసినట్టు చెప్పారు. మదనపల్లికి కంపెనీలు రాకపోవడానికి పెద్దిరెడ్డి కుటుంబమే కారణం అని ఆరోపించారు.

చైతన్యరథం

# టొమాటో రైతుల కష్టాలు తీరుస్తాం

**- మదనపల్లిలో నారా లోకేష్ హామీ**



మదనపల్లిలో టొమాటో రైతుల కష్టాలు తీర్చే విషయంలో టిడిపికి స్పష్టమైన ప్రణాళిక వున్నదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. మదనపల్లి లో టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు తో పాటు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం పలువురు ప్రముఖులు లోకేష్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో, ముఖ్యంగా టొమాటో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల ను లోకేష్ దృష్టికి తీసుకు వచ్చారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ మదనపల్లి పట్టణంలో సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయగలమన్నారు. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా కూల్చివేతలు మినహా, ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని చెప్పారు. మునిసిపాలిటీ లు, స్థానిక సంస్థలను పూర్తిగా దివాలా తీయించి నిర్వీర్యం చేశారని తెలిపారు.

# భూముల కోసమే విలీన నాటకం

**- నారా లోకేష్ విమర్శ**



ప్రముఖ ట్రస్టులు, ఎయిడెడ్ విద్యాసంస్థలకు చెందిన వేలాది కోట్ల రూపాయల భూములను స్వాధీనం చేసుకునేందుకే ప్రభుత్వం విలీనం నాటకాన్ని తెరపైకి తీసుకువచ్చింది అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం మదనపల్లి లో విద్యార్థి, యువజన సంఘాల జెఎసి ప్రతినిధులతో లోకేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారి నుద్దేశించి లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే, విద్యాసంస్థలలో సౌకర్యాలు మెరుగు పరచి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన క్రిస్టియన్, మైనారిటీ విద్య సంస్థలను ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకొని, పేదలకు విద్యను దూరం చేస్తున్నదని విమర్శించారు. జగన్ దోపిడీ విధానాలకు విద్యాసంస్థలు సైతం బలిపశు వులుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిడెడ్ సంస్థల్లో విద్యాభ్యాసం చేస్తున్న వేలాదిమంది కి ఉత్తమ విద్యను దూరం చేస్తున్నదని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చాక విద్య సంస్థల్లో రాజకీయ జోక్యాన్ని నివారించటం తో పాటు, కళాశాలలో వసతులు మెరుగుపరచి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయగలమని హామీనిచ్చారు. రాయలసీమలోనే పేరెన్నికగన్న మదనపల్లి బిటి కళాశాలకు పూర్వ వైభవం తీసుకు వస్తామని చెప్పారు.



# మైనారిటీ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

**- నారా లోకేష్ హామీ**

టిడిపి అధికారంలోకి రాగానే గతంలో మైనారిటీల కోసం అమలు జరిపిన పథకాలు అన్నింటినీ పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం మదనపల్లి పట్టణంలో మైనారిటీ ప్రముఖులతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మైనారిటీ ప్రముఖులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. చంద్రబాబు హయాంలో మంజూరైన షాదీఖానా ను పూర్తి చేయాలని, ఉర్దూ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని, వక్ఫ్ భూములను పరిరక్షించాలని, ఉర్దూను రెండవ భాషగా అమలు చేయాలని, హజ్ యాత్రకు వెళ్ళే ముస్లింలకు ఆర్థిక సహాయం పెంచాలని, ఎస్సీ, ఎస్టీ, బిసిల తరహాలో ముస్లింలకు సబ్ ప్లాన్ అమలు చేయాలని, మైనారిటీ భవన్ కోసం స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే మైనారిటీ సమస్యలను అన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ నేతలు ఆక్రమించుకున్న వక్ఫ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, వక్ఫ్ బోర్డు కు జ్యుడిషియల్ అధికారాలు కల్పిస్తామని తెలిపారు. మదనపల్లి లో షాదీ మహల్ నిర్మాణం పూర్తి చేయనున్నట్టు చెప్పారు. వైసీపీ హయాంలో ముస్లిం ల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేందుకు మైనారిటీలు అందరూ సహకరించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# వివేకా హత్యపై ఇంకా బుకాయింపులు ఎందుకు?

**(మొదటిపేజి తరువాయి)**

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శు క్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. వివేకా హత్యకేసు విచారణ తీవ్రతరమయ్యేకొద్దీ అవినాశ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలో భయం మొదలైందన్నారు. హత్యతో సంబంధం లేనప్పుడు వారు ఎందుకు కంగారు పడుతున్నారు? అని ప్రశ్నించారు.

"వివేకాహత్య జరిగినప్పుడు సీబీఐ విచారణ కోరుతూ కోర్టులో పిటిషన్ వేసిన జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక ఆ పిటిషన్ ఎందుకు వెనక్కుతీసుకున్నారు? అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేస్తే ఆయన పార్లమెంట్ పరిధిలోని 7గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారని ముందే బెదిరింపులకు ఎందుకు దిగారు? సీబీఐ విచారణ తీవ్రమయ్యేకొద్దీ ఎందుకు అవినాశ్ రెడ్డి ఆయన అనుచరులు కంగారు పడుతున్నారు? అరెస్ట్ కాకుండా ఎందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇవన్నీ చూస్తుంటే హూకిల్డ్ బాబాయ్ అనే ప్రశ్నకు సమాధానం ప్రజలకు తేట తెల్లమైపోలా!" అని వర్ల వివరించారు. సీబీఐ వారు కనిపెట్టింది గూగుల్ టేకౌట్ కాదు. టీడీపీ టేకౌట్ అని అవినాశ్ రెడ్డి మాట్లాడుతున్నారు. బాబాయ్ ని చంపింది ఎవరో ప్రజలకు తెలిసిపోయినా, ఆ హత్యతో టీడీపీకి ఎలాంటి సంబంధంలేకపోయినా, ఇంకా దింపుడు కళ్లం ఆశలతో టీడీపీపై నిందలేయ డానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హత్యజరిగిన తర్వాత ముద్దాయిలంతా అవినాశ్ రెడ్డి ఇంట్లో సమావేశమయ్యారని గూగుల్ టేకౌట్ ద్వారా సీబీఐ గుర్తించిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా తప్పుపడుతూ, టీడీపీకి ఆపాదించాలని చూస్తున్నారంటే మీరు ఎంతటి నీతిమాలినవారో అర్థమవుతోందని విమర్శించారు. గూగుల్ టేకౌట్ అనేది ఆథంటికేటెడ్ రికార్డ్. అది సాదాసీదా ఆధారం కాదు. అని స్పష్టం చేశారు. హత్య జరిగినప్పుడు ఒకపదునైన ఆయుధంతో (షార్ప్ వెపన్) వివేకానందరెడ్డిని చంపారని జగన్మోహన్ రెడ్డి చెప్పారన్నారు. హత్యో, ఆత్మహత్యో ప్రజలకే తెలియనప్పుడు, జగన్ తానే దగ్గరుండి చూసినట్టు అంతకచ్చితంగా పదునైన ఆయుధంతో వివేకానందరెడ్డిని నరికిచం పారని ఎలాచెప్పారని ప్రశ్నించారు. అంటే అవినాశ్ రెడ్డి ముందే జగన్ కు హత్యకు సంబంధించిన వివరాలు పూసగుచ్చినట్టు వివరించాడని అర్థమవుతోందన్నారు. హత్య అనంతరం జగన్, అవినాశ్ రెడ్డిలు ఒకరితో ఒకరు మాట్లాడుకున్నతీరు వారిమాటలతోనే తేలిపోయిందని చెప్పారు. వైసీపీ ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాదరెడ్డి గతంలో 7గురు ఎమ్మెల్యేలం రాజీనామాచేస్తామన్నాడు. అవినాశ్ రెడ్డికి అరెస్ట్ భయం పట్టుకున్నాక రాజీనామాలు చేయకుండా ఎందుకు సంకోచిస్తున్నారు? అని ప్రశ్నించారు.

**ముఖ్యమంత్రి దంపతుల్ని విచారిస్తేనే వివేకాహత్యకేసు విచారణ సంపూర్ణమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.**

జగన్‌కు బాబాయ్ హత్యతో సంబంధంలేకుంటే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎందుకు సీబీఐ విచారణకోరారో, ముఖ్యమంత్రి అయ్యాక కోర్టులో వేసిన పిటిషన్ ఎందుకు వెనక్కు తీసుకు న్నారో తక్షణమే రాష్ట్రప్రజలకు సమాధానంచెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం ఉంటే, వివేకాహత్యకేసుతో ఆయనకు సంబంధంలేకుంటే తక్షణమే ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రిని, ఆయన భార్యను విచారించకుండా వివేకాహత్యకేసు విచారణ సంపూర్ణం కాదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దంపతుల్ని సీబీఐ విచారించాకైనా ఆయన నోరు విప్పుతారా? అప్పుడైనా పిటిషన్ ఎందుకు వెనక్కు తీసుకున్నారో సమాధానం చెబుతారా? అని ప్రశ్నించారు. అదొక్కటే కాదు. పదునైన ఆయుధం అనిఎలా చెప్పగలిగారు? అన్నారు. హత్యజరిగిన అనంతరం నాటి గవర్నర్ వద్దకు జగన్మోహన్ రెడ్డి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఆయనతో ఏం మాట్లా డారు? హత్యకేసుని విచారిస్తున్న సీబీఐని ఎందుకు మీ అధికారంతో ఇబ్బందులకు గురిచేశా రు? సీబీఐ అధికారి రాంసింగ్ పై ఎందుకు తప్పుడుకేసులు పెట్టించారు? ఇలాఅనేక ప్రశ్నల తాలూకా వేళ్లన్నీ ముఖ్యమంత్రివైపే చూపిస్తున్నాయి.అని వివరి చారు. వాటన్నింటికీ సమాధానం చెప్పాల్సిన బాధ్యత గౌరవముఖ్యమంత్రి పైనే ఉందన్నారు. బాబాయ్ ని చంపింది ఎవరో రాష్ట్రప్రజలకు తెలిసి పోయింది. ఇప్పటికైనా కుప్పిగంతులు వేయడం ముఖ్యమంత్రి, అవినాశ్ రెడ్డి మానుకోవాలని హితవు పలికారు.

చనిపోయిన వ్యక్తికి వేరేమహిళతో సంబంధం ఉందనేది అవినాశ్ రెడ్డి ఇప్పుడు చెప్పడంకాదు. హత్యజరిగిన నాడే సాక్షిమీడియా ఆ సంబంధంపై పుంఖాను పుంఖాలుగా కథనాలు వండి వార్చిందన్నారు. ఆనాడే అవినాశ్ రెడ్డి కూడా సదరు అంశాన్ని ప్రస్తావించాడని చెప్పారు. అవినాశ్ రెడ్డి నేడు మీడియాతో మాట్లాడుతూ, తెలుగుదేశం పేరు ప్రస్తావించాడు కాబట్టే, తాము మాట్లాడుతున్నామన్నారు. వివేకా హత్యకేసు నుంచి అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి తప్పించుకోలేరని ఆయన అభిప్రాయపడ్డారు. వారందరూ ఎప్పటికైనా శ్రీకృష్ణజన్మస్థానానికి చేరాల్సిందే" అని వర్ల తేల్చిచెప్పారు.

# వైసిపి డైవర్షన్ పాలిటిక్స్

## బాబాయ్ హత్యకేసు నుంచి దృష్టి మరల్చడానికే స్కిల్ డెవలమెంట్‌పై రభస

- బొండా ఉమామహేశ్వర్‌రావు




టిడిపి హయాంలో విజయవంతంగా కొనసాగిందని, గత తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగినటువంటి రాష్ట్రంలోని యువతకు మంచి ప్రాజెక్ట్ స్కిల్స్ డెవలప్ చేసి చదువుకున్న యువతకి ఉపాధి ఉద్యోగాలు కల్పించారని టిడిపి పొలిట్ భ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఇంటర్నేషనల్ సంస్థ 8 రాష్ట్రాలలో విజయవంతంగా అమలవుతున్నటువంటి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కేంద్ర ప్రభుత్వం అమలు చేసినటువంటి ప్రోగ్రాం ని కేంద్ర ప్రభుత్వం అనుమతులతో చట్టబద్ధంగా 2 లక్షల మందికి యువతకి ప్రోగ్రాంలో ఇన్వాల్వ్ చేసి 64 వేలమంది యువతకి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేస్తే, ఈరోజు వైసిపి ప్రభుత్వ న్యూస్ పేపర్ ఏదైతే సాక్షి ఉందో తప్పుడు కథనాలు ప్రచురించి విషపు రాతలను రాసి ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నాయని.

సాక్షి పేపర్లో అనేక కథనాల మీద ఏపి సిఐడి ఎక్కడ ఎక్కడ నుంచో ప్రైవేట్ రంగాల్లో ఉన్నవారిని రిటైర్డ్ అయిపోయిన వారిని అనేకమందిని ఈరోజు ఎంక్వయిరీ చేస్తున్నారని, అసలు ఇందులో వాస్తవాలు ఏంటి ఈ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఎందుకు ఆంధ్రప్రదేశ్లో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంది దీనివల్ల రాష్ట్రంలో ఎంతమంది యువత బాగుపడ్డారు అనేది ఏమాత్రం అవగాహన ఆలోచన లేనటువంటి జగన్ రెడ్డి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి సొంత పత్రిక సాక్షి కట్టుకథలు రాస్తూ ఈరోజు ప్రజల మనసుల్లో విషాన్ని ఎక్కిస్తుంది.

తెలుగుదేశం ప్రభుత్వం తరపున సాక్షి పేపర్లో రాసిన దానికి గాని ఏపి సిఐడి అధికారులు అడుగుతున్నటువంటి విషయాలకు గాని దానికి కూడా సమాధానాలు చెప్తామని, గత ప్రభుత్వంలో అధికారులు, గత ప్రభుత్వంలో ఫైల్స్ స్పష్టంగా ఉన్న, ఈరోజు ఈ వైసీపీ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ వీళ్ళు చేసే అవినీతి అక్రమాలు బాబాయ్ హత్య కేసు దృష్టిని మళ్లించడం కోసమే ఈరోజు నాలుగు సంవత్సరములు తర్వాత 2019లో అయిపోయినటువంటి ఏమీ లేనటువంటి కథనాన్ని ఏపి సిఐడి చెప్పు చేతల్లో పెట్టుకొని ఎవరో ఒకరిని ప్రతిరోజు లోపల వేయండి అని ఆదేశాలు జారీ చేస్తూ, ఎవరో ఒకరితో 164 స్టేట్మెంట్ ఇప్పించండి, గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్న వారి పేర్లు చెప్పండి . వారిని అరెస్టులు చేయండి అని ఉసిగొలుపుతున్నారు.

గతంలో ఇద్దరు అధికారులని సుబ్బారావు గారిని ,లక్ష్మీనారాయణ గారిని, తీసుకొని వచ్చి ఎంక్వయిరీ చేసి ఏమీ లేదని తెలిసినా కూడా ఇవాళ వివేక హత్య కేసులో అసలు నేరస్తులు హంతకులు బయటపడుతున్నటువంటి క్రమంలో డైవర్షన్ పాలిటిక్స్ చేసి, మాజీ ఉద్యోగి అయినటువంటి భాస్కర్ గారిని తీసుకొని వచ్చి మెజిస్ట్రేట్ దగ్గర 164 స్టేట్మెంట్ గతంలో ఇప్పించి మరలా ఇప్పుడు ఆయన్ని అరెస్టు చేస్తే మెజిస్ట్రేట్ గారు ఏ రకంగా అరెస్టు చేస్తారని 41 నోటీసు ఇవ్వండి అని చెప్పి స్పష్టంగా రిమాండ్ రిజెక్ట్ చేశారని.అయిన ఏపి సిఐడి. అధికారులకి బుద్ధి రాకుండా శ్రీకాంత్ ఐఆర్ఎస్ అధికారిగా అనేక పోస్టులు చేసినటువంటి వ్యక్తి రిటైర్డ్ అయిపోయి ఎక్కడో ఢిల్లీలో వేరే ప్రైవేట్ జాబ్ చేసుకున్నటువంటి ఆయన్ని తీసుకొని వచ్చి, నిన్న 11 గంటలు ఇంటరాగేషన్ చేశారని, అయినా ఏ అవినీతి జరిగిందని ఒక్క డాక్యుమెంట్ కూడా లేకుండా ఒక్క ఆధారం లేకుండా ఎలా ఇంట్రాగేషన్ చేస్తారని ప్రశ్నించారు.

అయినా ఈరోజు సాక్షి పేపర్లో 370 కోట్లు అవినీతికి పాల్పడ్డారని ప్రచురించారని, 370 కోట్లు ఎక్కడికిపోయినాయని ఎవరి ఎక్కడి నుంచి ఎవరి అకౌంట్ కి వెళ్లిందని ఆధారాలు ఏమన్నా ఏపి సిఐడి అధికారులు కనిపెట్టారా అని, ఈరోజు కనీసం ఇంగిత జ్ఞానం లేనటువంటి ఈ అధికారులు ఈ సాక్షి పత్రిక ఇన్స్టా లీతిన అవాస్తవాలు రాస్తోంది.

అసలు ఏపి సిఐడికి ఈ కేసును విచారించే అర్హత లేదని ఇది ఒక జిఎస్‌టికి సంబంధించినటువంటి కేసు అని, ఈ స్కిల్ డెవలప్మెంట్ లో డిజైన్ టెక్ అనే కంపెనీ ఫెసిలిటేటర్‌గా ఉందో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాళ్లకు ఇచ్చినటువంటి డబ్బులు విషయంలో ఎప్పుడో పూణేలో వాళ్ళ కంపెనీ నుంచి ఏడు కోట్ల రూపాయలు జిఎస్‌టి కట్టలేదు అని ఈ డిజైన్ టెక్ కంపెనీ ఎక్కడైతే రిజిస్టర్ అయివుందో ఆ రిజిస్టర్ అయిన కంపెనీ నుంచి జిఎస్‌టి ఏడు కోట్ల రూపాయలు కట్టలేదు అనేది దానిమీద ఈడి దర్యాప్తు జరుగుతా ఉందని, ఈడీ కొంతమందికి నోటీసులు కూడా జారీ చేసిందని వారు ట్రిపుల్‌కి వెళ్ళారని, దీనిలో ఏపి సిఐడికి ఏమన్నా సంబంధం ఉందా అని ప్రశ్నించారు.


ఎక్కడైనా ఆంధ్రప్రదేశ్లో డబ్బులు దుర్వినియోగం జరిగినాయి అని కానీ, అక్రమాలు జరిగినాయని గాని ఎక్కడైనా మీకు ఎవరైనా చెప్పారా అని, లేదంటే మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ఆ డబ్బులు ఎవరి అకౌంట్లోకి వెళ్లినయని ఏమన్నా పట్టుకున్నారని ప్రశ్నించారు, ఏ ఆధారము లేకుండా ఏ సాక్ష్యం లేకుండా ఈరోజు ఇన్స్టా లీతిన ఏదో ఒక విధంగా వారిని భయభ్రాంతులకు గురిచేసి ఏదో ఒక స్టేట్మెంట్ ఇప్పించాలని ప్రయత్నం చేస్తున్నారని, అజ శ్రీకాంత్ అనే వ్యక్తి ఒక రిటైర్డ్ ఐఎఆర్ఎస్ అధికారిగా ఎక్కడో ఉన్న ఆయన్ని తీసుకొని వచ్చారని అసలు ఆ ప్రాజెక్టులోకి ఆయన వచ్చినది 2019 మార్చ్ లో ఆ ప్రాజెక్టు ఎండిగా ఆయన జాయిన్ అయ్యారని, ప్రాజెక్టు ఇంప్లిమెంట్ అయింది 2015 లో ప్రాజెక్టు కన్విన్స్ అయిందని ఈయన కన్నా ముందు మూడున్నర సంవత్సరాల ముందు మొదలైందని 2019 మార్చ్ అంటే ఏప్రిల్ లో ఎన్నికలు వచ్చినాయి అని మేలో రిజల్ట్స్ వచ్చినాయి అని అప్పటికే ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నటువంటి సమయంలో ఈయన దానికి ఎండిగా వచ్చారని, తర్వాత ఆయన రిటైర్డ్ కూడా అయిపోయారని ఆయనకు అసలు ఏమీ సంబంధంలేని కేసులో ఆయన్ని ఇరికించారని ఆయన టైం ఏ ఫైల్ మీద ఆయన సంతకం పెట్టలేదని . దానికి ముందు 2015లో ప్రేమ్ చంద్ర రెడ్డి గారు అసలు ఈ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ చేసిన వ్యక్తి అని ఆయన కూడా పక్కాగా రూల్స్ కి నిబంధనలకి ఎక్కడ వైలెట్ చేయకుండా ఆయన ఆ రోజున ఆ స్కీమ్ ని డెవలప్మెంట్ చేశారని, కేంద్రం నుంచి ఎవల్యూషన్ సర్టిఫికెట్ తీసుకొని వచ్చి, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 40 ఇంజనీరింగ్ కాలేజీలకి ఇంక్లూడింగ్ పులివెందులలో ఉన్నటువంటి ఐఐటి కాలేజ్ కూడా ఐఐఐ ఐటి కాలేజీకి కూడా సామాగ్రిని ఇచ్చారని జెఎన్‌టియూ అనేకమైనటువంటి ఇంజనీరింగ్ కాలేజీలకి దీనికి జిఎంఆర్ ఆ కమిటీకి చైర్మన్ గా ఉన్నారని మహామహులు చైర్మన్‌గా ఉండి వారి ఆధ్వర్యంలో ఈ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం జరిగితే, ఈరోజు నాలుగు సంవత్సరముల తర్వాత అంత పెద్ద వారిని తీసుకొని వచ్చి వారికి సంబంధం లేకపోయినా గుంటూరు సిఐడి ఆఫీసులో నిన్న 11 గంటలు ఉంచి పంపించి మరీ ఇవాళ పొద్దున్న రమ్మన్నారని, ఈరోజు అధికారులకు కూడా హెచ్చరిస్తున్నామని ఏదైతే తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన ఆదేశాలను పాటించి సంబంధం లేని రిటైర్డ్ అధికారులను పిలిపిస్తా ఉన్నారు రేపు మీకు కూడా అదే గతి పడుతుందని, ఈరోజు రాజకీయ కక్షలతో తాడేపల్లి ఆదేశాలను పాటించి వారు స్టేట్మెంట్ ఇవ్వకపోతే థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తామని బెదిరిస్తున్నారని.వారి వైసిపి ఎంపీ రఘురామకృష్ణం రాజు గారికి జరిగినట్టే మీకు జరుగుతుందని బెదిరిస్తున్నారని.

తక్షణమే ఈ అక్రమ కేసులు ఆపకుంటే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని రాబోయేది తెలుగుదేశం పార్టీ అని ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని మసలుకుంటే ఎవరైతే జగన్ రెడ్డికి కొమ్ముకాస్తున్నారు వారు భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదుర్కోక తప్పదని బొండా ఉమ గారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోటీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, పరుచూరి ప్రసాద్, చలమల శెట్టి శ్రీనివాస్, గంటా కృష్ణమోహన్, ఆలా తారక రామారావు, ఏ.కోటేశ్వరరావు, గాజుల రవి,గడ్డం రాజు పాల్గొన్నారు.



**కన్నా బాటలో టీడిపి లోకి....**

తెలుగుదేశం పార్టీ లో చేరిన సీనియర్ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ వెంట వలసలు ప్రారంభం అయ్యాయి. వివిధ పార్టీ లలో వున్న కన్నా అనుచరులు ఒక్కొరొక్కరుగా ఆయా పార్టీలను వీడి టిడిపి లో చెరసాగారు. తాజాగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకుడు, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ములగాడ శివ ఆ పార్టీ నీ వీడి టిడిపి లో చేరారు. కన్నాను కలిసిన అనంతరం శివ తన నిర్ణయాన్ని ప్రకటించారు. త్వరలోనే పెద్ద సంఖ్యలో నాయకులు టిడిపిలో చేరనున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మద్దతుగా పెండ్లిమర్రి మండలం ఎల్లటూరు గ్రామపంచాయతీ యూనిట్ ఇన్చార్జి కర్నాటి చంద్రబాబు రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పట్టబద్రుల ఓటును మీ పవిత్రమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించమని ప్రచారం చేశారు. చంద్రశేఖర్ రెడ్డి సాంబశివారెడ్డి శివారెడ్డి పరమేశు, గంగిరెడ్డి, అన్నమయ్య తిరిగి రెడ్డి రాజారెడ్డి, రామ గంగిరెడ్డి చెనరాయుడు ఐవా రెడ్డి రామ్నాథ్ రెడ్డి బయన్న ప్రసాద్ రెడ్డి ఓబుల్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసీపీ పాలనపై రాష్ట్రవ్యాప్తంగా గ్రాడ్యుయేట్లు నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. ప్రశ్నించే గళాన్ని శాసనమండలికి పంపడానికి ఉత్సాహపడుతున్నారు. టిడిపిని మాత్రమే నమ్ముతామంటున్నారు.
- వేపాడ చిరంజీవిరావు, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి

# వేపాడ చిరంజీవిరావు గెలుపుకై సుడిగాలి పర్యటన



ఉత్తరాంధ్ర పట్టభద్రుల యం ఎల్ సి అభ్యర్థి గా టిడిపి తరపున పోటీ చేయుచున్న డాక్టర్ వేపాడ చిరంజీవి తరపున మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి కుమార్ ఆధ్వర్యం లో, మాజీ మంత్రి, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల యం ఎల్ సి పరిశీలకులు గొల్లపల్లి సూర్యరావు, సీనియర్ నాయకులు పైల ప్రసాదరావు లు మాడుగుల నియోజకవర్గం, దేవరపల్లి మం డలం రవాడ గ్రామంలో జడ్పీ ఉన్న త పాఠశాలను, దేవరపల్లి లో పోలీస్ స్టేషన్, రైతు భరోసా కేం ద్రం, తహశీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపిడిఓ కార్యాలయం, ఎం పి యూపి స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించి అక్కడ పని చేస్తున్న పట్టభద్రుల ఓటర్లను మొదటి ప్రాధా న్యత ఓటు ను వేపాడ చిరంజీవి రావుకి వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు.

# భూమిరెడ్డి గెలుపే లక్ష్యంగా టిడిపి నాయకుల ప్రచారం



టిడిపి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి గెలుపు లక్ష్యంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా, తెలుగు దేశం పార్టీ రాజంపేట మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు రాజంపేట మండలంలోని పోలి పంచాయతీలో, గ్రాడ్యుయేట్ ఓట్లు కలిగిన వారి ఇండ్లకు వెళ్ళి ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటును వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లని వేడుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కిచ్చగారి రామచంద్ర, యూనిట్ ఇంచర్జ్ వెంకటరమణ, బూత్ కన్వీనర్ కిచ్చగారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలంలోని రైల్వే కోడూరు పట్టణం నందు అదేవిధంగా ఓబులవారిపల్లి మండలంలోని బోటిమీద పల్లి గ్రామపంచాయతీ వైకోట గ్రామపంచాయతీ బాలి రెడ్డిపల్లి గ్రామపంచాయతీల నందు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు, పట్టభద్రుల ఎన్నికల పరిశీలకులు సింహాద్రి కనకాచారి అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయ కులు కలిసి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయుచున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపు కొరకు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క పట్టభద్రుని కలిసి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయుచున్న అభ్యర్థిని మీ అత్యంత అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగినది.

# భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మద్దతు గా బద్వేలు మాజీ శాసనసభ సభ్యురాలు విజయమ్మ ప్రచారం నిర్వహించారు. బద్వేలు నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండలంలోని, నరసాపురం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, ఆదర్శ పాఠశాల, అశోక్ కుమార్ రెడ్డి పాఠశాల, కోడిగుడ్లపాడు పాఠశాలలో ఉపాధ్యాయిని. ఉపాధ్యాయుల దగ్గరకు వెళ్లి కరపత్రాన్ని అందించి,లేని వారికి ఫోన్ ద్వారా ఓటు వేయు విధానాన్ని వివరించారు. పశ్చిమ రాయలసీమ పట్టుభద్రుల తెలుగుదేశంపార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మొదటి (1)ప్రాధాన్యతఓటు వేసి గెలిపించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు,క్లస్టర్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపిద్దాం

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్ల ప్రచారం లో భాగంగా ఒంగోలు నగరంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజెస్ నందు పర్యటించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని దామచర్ల జనార్ధన్ ఓట్లు అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమం లో పార్టీ పరిశీలకలు దాసరి రాజా మాస్టర్,కనపర్తి శ్రీనివాస్, మద్దిరాల మ్యాని, కామేపల్లి శ్రీనివాసరావు,కొరాలి నాగేశ్వరావు, ఎ.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ సారధి,కాలేజీ ప్రిన్సిపల్స్,తదితరులు పాల్గొనడం జరిగినది.



## భూమిరెడ్డి గెలుపుకై ప్రచారం

శాసన మండలి ఎన్నికల్లో భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డిని అఖండ మెజారిటీతో ఆదరించాలని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అభ్యర్థించారు. నందికొట్కూరు నియోజకవర్గం మండలములోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, వైష్ణవి డిగ్రీ కాలేజీ, విజ్ఞాన స్కూల్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



పోరుమామిళ్ల క్లస్టర్ పరిధిలో టిడిపి నాయకురాలు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పోరుమామిళ్ల తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ వై. సుధాకర్, శ్రీశైలం బోర్డ్ మాజీ మెంబర్ సీతా వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీలు హిమాంహుసేన్, సెట్టెం వెంకటప్రతాప్ తదితరులు ఓటర్లను అభ్యర్థించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలో ఫోర్జరీ సర్టిఫికేట్లు, ఫేక్ డోర్ నంబర్లతో నమోదైన నకిలీ ఓటర్లు ఓటింగ్ లో పాల్గొనకుండా చూడాలని తిరుపతి కలెక్టర్ వెంకట రమణా రెడ్డికి కంప్లైంట్ ఇచ్చాం. - నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే

# అరాచక పాలనకు స్వస్తి పలకాలి

రాష్ట్ర ప్రజలంతా వైసిపి అరాచక పాలనకు స్వస్థి పలకాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. ఇటీవల గన్నవరంలో జరిగిన సంఘటనలో తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్ పై పంపిన బీసీ నాయకులు దొంతి చిన్న మరియు పార్టీ నాయకులకు న్యాయస్థానం వారికి బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.
గన్నవరంలోని దొంతి చిన్న ఇంటికి వెళ్లి రాజేంద్రప్రసాద్ మరియు ఇతర టిడిపి నాయకులను పరామర్శించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరంలో వైసీపీ రౌడీ మూకలు తెలుగుదేశం పార్టీ ఆఫీసును ధ్వంసం చేసి, టిడిపి నాయకుడు దొంతి చిన్న ఇంటిపై దాడి చేసి,వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి తిరిగి మా



తెలుగుదేశం పార్టీ నాయకులు పైనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి ఈ జగన్ ప్రభుత్వం రాక్షసానందం పొందుతుందని, ఆంధ్ర రాష్ట్రంలో ఇంకా న్యాయవ్యవస్థ, చట్టం ఉంది కాబట్టే మా నాయకులు బెయిల్ పై విడుదలయ్యారని, రాష్ట్ర ప్రజలంతా కలిసి ఈ దుర్మార్గపు పాలనకు స్వస్తి పలకవలసిన సమయం ఆసన్నమైందని రాజేంద్రప్రసాద్ అన్నారు.
ఈ కార్యక్రమంలో తెదేపా బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, కోనేరు రాము, వంగ అయ్యప్ప రెడ్డి, చక్క వెంకటేశ్వరరావు, తంగిరాల శ్రీనివాసరావు, నాగబాబు, కుందేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుకి ఘన స్వాగతం



శింగనమల నియోజకవర్గంలోకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు శుక్రవారం తొలిసారి విచ్చేసిన సందర్భంగా టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు రామలింగారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు స్వాగతం పలికారు.

## భూమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: జనార్దన్ రెడ్డి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని చైతన్య పబ్లిక్ స్కూల్ నందు పని చేసే గ్రాడ్యుయేట్ ఉద్యోగస్తులను బీసీ జనార్ధన్ రెడ్డి కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి "భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి"కి మద్దతుగా మొదటి (1) ప్రాధాన్యతగా ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి, పట్టణ ఉపసర్పంచ్ బుర్రానుద్దీన్, నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగ అధ్యక్షులు టంగుటూరు శ్రీనయ్య, పట్టణ అధ్యక్షుడు ఖాసీం బాబు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు రాయలసీమ సలాం, పట్టణ ఉపాధ్యక్షులు దివాకర్ రెడ్డి, కలాం.బొబ్బల మద్దిలేటి రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, షబ్బీర్, శివరామిరెడ్డి, మిట్టపల్లి సుబ్బారెడ్డి,అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

**పుట్టపర్తిలో..**

పుట్టపర్తి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కొత్తచెరువు మండలంలోని గుంటిపల్లి, మామిళ్లకుంట క్రాస్ నందు ఎమ్మెల్సీ పట్టబద్రుల ఓటు కలిగిన అభ్యర్థుల ఇంటింటికి వెళ్లి పశ్చిమ రాయలసీమ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీ తో గెలిపించవలసినదిగా అభ్యర్థించారు.



# భూమిరెడ్డిని గెలిపించాలి

పశ్చిమ రాయలసీమలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరందకుంది. టిడిపి నేతలు, కార్యకర్తలు వాడవాడలా తిరుగతూ తమ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.
శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గం ఇన్చార్జి బి. కె.పార్థసారథి ఆదేశాల మేరకు, సోమందేపల్లి మండలలో రంగేపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో పట్టభద్రులు మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలులో భాగంగా స్థానిక సర్పంచ్ నరసింహులు, గ్రామంలోని కార్యకర్తలు పాల్గొని ఉపాధ్యాయుల ఓటుని భుమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు.





**ఆత్మకూరులో..**

రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ . మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మ, మరియు ఆత్మకూరు మండల ఇందార్జ్ బాలాజీ అన్న ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు గ్రామంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల కడప కర్నూలు అనంతపురం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం తెలుగు యువత అధ్యక్షుడు అంకె ఆనంద్ ఆత్మకూరు మండలం రైతు సంఘం అధ్యక్షుడు దుబ్బ రవీంద్రారెడ్డి, హిందూపురం పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి టి. బాబా, ఆత్మకూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు జి బొమ్మయ్య ఆత్మకూరు మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు చికెన్ వలి, గుజ్జల రవి, మంత్రిగారి నరేష్ కుమార్, గుజ్జల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు



మన మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టీవీ శ్రీరామ మూర్తి, జిల్లా తెలుగుదేశం పార్టీ కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వరరావు, డివిజన్ ఇంచార్జి తోక వీరయ్య, ఐటీడీపీ ఇన్చార్జి తోక బ్రహ్మయ్య డివిజన్ నాయకులు పాల్గొన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రతి ఏటా జాబ్ కేలండర్ అంటూ నిరుద్యోగ యువతను పచ్చిగా మోసం చేశారు. అన్ని రంగాల్లోను రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు. ఈ ఎన్నికల్లో టిడిపిదే గెలుపు.

– కంచర్ల శ్రీకాంత్, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి

## భూమిరెడ్డికి మద్దతుగా కమలాపురంలో ప్రచారం



ప్రభుత్వ ఉద్యోగులు,ప్రైవేటు ఉద్యోగులు,నిరుద్యోగ యువత, పట్టభద్రుల ఓటర్లంతా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కమలాపురం మండల టిడిపి నాయకులు కోరారు. కమలాపురం పట్టణంలో గండ్లూరు కాలనీ, కుమ్మర వీధి, బ్లైండ్ కాలనీ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో పట్టభద్రుల ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రామ్‌గోపాల్‌రెడ్డి గెలుపుతోనే నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్బాషా, కమలాపురం క్లస్టర్ ఇంచార్జ్ గంగుల్ రెడ్డి దివాకర్ రెడ్డి, యూనిట్ ఇన్చార్జిలు బోయిల్ల రామునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని గెలిపించాలని పెనుకొండలో ప్రచారం



శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కే పార్థసారథి ఆధ్వర్యంలో పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి, మండల రెవెన్యూ కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, సబ్ కలెక్టర్ కార్యాలయం, పంచాయతీ రాజ్ – నిఘా, నాణ్యత విభాగం, పంచాయతీ రాజ్ – కార్యనిర్వాహక ఇంజనీర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, సచివాలయం 3,4, శ్రీ చైతన్య మండల సమాఖ్య, ఉద్యానవన శాఖ కార్యాలయాలు, గ్లోబల్ జెన్ స్కూల్ లలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచినటువంటి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి (1) మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకటరాముడు, కేశవయ్య, హుజూర్, పాలడుగు చంద్ర, రఘువీర్ చౌదరి, కన్నాస్వామి, అశ్వర్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపుకై ప్రచారం



హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారి ఆదేశాల మేరకు లేపాక్షి మండలం లేపాక్షి పంచాయతీలోని మండల కన్వీనర్ ఈ.జయప్ప ఆధ్వర్యంలో లేపాక్షి పంచాయతీలోని లేపాక్షి ఎస్సీ కాలనీ లేపాక్షిలోని సచివాలయం, బ్యాంకులు ప్రభుత్వ కార్యాలయంలో టిడిపి బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్సీ ఓటుకు అర్హతలైన వారి ఇంటి దగ్గరికి వెళ్లి ఓటర్లతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



మార్చి13వ తేదీన జరగబోవు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగం గా ఎర్రగుంట్ల మండలం ఆర్.టి.పి.పి కలమళ్ళ గ్రామంలో ఇంటింటికి తిరిగి, ఇంటిదగ్గర లేని వారికి ఫోన్ ద్వారా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మొదటి – (1) ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి గెలిపించాలని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి . ఆర్.టి.పి.పి యూనియన్ నాయకులు కాంట్రాక్ట్స్ లేబర్ నాయకులు, కలమళ్ళ యూత్,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



గాజువాక లో ఉత్తర ఆంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు గద్దె రామమోహన్, కార్పొరేటర్ ముమ్మనేని వెంకట ప్రసాద్, గద్దె ప్రసాద్, పేరేపి ఈశ్వర్, మెడబలిమి ముక్తేశ్వరావు, దూళిపాళ్ల రమేష్, గద్దె రమేష్.



టిడిపి రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రులఎన్నికల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కడప నగరం 23వ డివిజన్లో ప్రచారం నిర్వహించారు.



హిందూపురం 26 వ వార్డు లో బుల్లెట్ జియా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిడిపి నేతలు.



ప్రొద్దుటూరు పురపాలక సంఘం ఆరవ వార్డులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా తాటి శ్రీనివాస యాదవ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఫోటో స్టూడియో బాలాజీ కమల్ భాష బిటెక్ రామాంజి చింతలపూరి నరసింహుడు కొర్రపాడు రామాంజి మొదలగు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/



పాలనలో అన్ని విధాలా విఫలమైన జగన్ ప్రభుత్వం ఇప్పుడు తీవ్ర అసహనంతో ఉంది. రాష్టంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోయింది. ఏపిని సంక్షోభ పరిస్థితిలోకి వైసీపీ ప్రభుత్వం నెట్టింది.
- కోండ్రు మురళి, మాజీ మంత్రి

# పట్టభద్రులూ.. ఆలోచించండి!



రాష్ట్రవ్యాప్తంగా గ్రాడ్యుయేట్లలో మార్పు వచ్చిందన్నారు. పట్టభద్రులు ఇకపై వైసీపీ కట్టుకథలు నమ్మబోరని.. ప్రశ్నించే గళాన్ని శాసనమండలికి పంపిస్తారని టీడీపీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల భవిత తెలుగుదేశం బాధ్యత అని పేర్కొన్నారు.అసమర్థ ప్రభుత్వ పాలనలో ఉద్యోగాలు రాక, అవకాశాలు లేక విసిగి వేసారిన గ్రాడ్యుయేట్ యువత గర్జించింది. తమ భవిష్యత్తు కోసం అంటూ గళమెత్తింది. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తామని దేశంలో 19వ స్థానానికి ఏపీలో విద్యా వ్యవస్థను దిగజార్చారు. యువత భవిష్యత్తును చిత్తు చేస్తూ డ్రగ్స్ కేరాఫ్ గా రాష్ట్రాన్ని మార్చేశారు. 2,30,000 ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలండర్ అంటూ నిరుద్యోగ యువతను మోసం చేసారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసారంటూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రాడ్యుయేట్లు వైసీపీ పాలనపై నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. ప్రశ్నించే గళాన్ని శాసనమండలికి పంపుతాం అంటూ నినదిస్తున్నారు. మేం మోసపోయిన నిరుద్యోగులం. టీడీపీని మాత్రమే నమ్ముగలం అంటున్నారు. జిల్లా కేంద్రమైన అనకాపల్లి రింగ్ రోడ్డు తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ కార్యాలయం నుండి చిన నాలుగురోడ్ల కూడలి వరకూ ప్రచార కార్యక్రమం జరిగింది. టీడీపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు 2వ క్రమసంఖ్యలో 1 ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ యువత, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## సైదాపురంలో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



సైదాపురం మండలంలో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలి. సైదాపురం మండలం,కృష్ణారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ మహా విష్ణువు,శ్రీ మహాలక్ష్మీదేవి వార్ల దర్శించుకొని, మండలంలో పలు గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చార్టెడ్ అకౌంట్స్ సౌతన్ జోన్ ఆఫ్ ఇండియా ఎస్ఐఆర్‌సి మాజీ ఛైర్మన్ సిఎ.చిన్న మస్తాన్ ,సైదాపురం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,డాక్టర్ మస్తాన్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

## అవగాహన ఉన్న నేతను ఎన్నుకుందాం: మాజీ మంత్రి కోండ్రు మురళి



సమస్యల పట్ల అవగాహన కలిగిన, ఉద్యోగ,ఉపాధ్యాయుల,నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాట సమర్థుడు. ఎందరో పట్టభద్రుల విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్పించిన డాక్టర్.వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇందార్జి కోండ్రు మురళీమోహన్ అన్నారు. రాజాం వివిధ ప్రైవేట్ స్కూల్ లు,కాలేజీలు,గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉద్యోగులను కలిసి తెదేపా బలపరచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. నాలుగేళ్లుగా రాష్టంలో రాక్షస పాలన సాగుతుందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరుగుతుందని కోండ్రు విమర్శించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఏపీలో ఎన్నికలు అంటే ఒక ఫార్స్ గా మారాయని, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నపటికీ అధికార దుర్వినియోగం జరిగుతోందని ఆరోపించారు.మూడు జిల్లాల్లో దొంగ ఓట్లు పెద్దెత్తున నమోదు చేయించారని ఘాటుగా వ్యాఖ్యానించారు.

## అధర్మాన్ని ఓడించి, ధర్మాన్ని గెలిపిద్దాం



డా.కంచర్ల శ్రీకాంత్ విజయం జగన్ పతనానికి నాంది పలకాలని మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ బూతు ప్రసన్న కుమార్ అన్నారు. వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,ఇన్చార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు బాలయపల్లి మండలంలోని కొత్తపాలెం, జార్లపాడు, అక్కసముద్రం, కయ్యూరు గ్రామంలో ఉన్న స్థానిక ఎమ్మెల్సీ ఓటర్లని కలిసి మీ అమూల్యమైన ప్రాధాన్యత ఓటుని కంచర్ల శ్రీకాంత్ కు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రార్థించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టీడీపీ 6 లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇస్తే దాన్ని జగన్ రెడ్డి రద్దు చేశారు. ప్రతి ఏటా డియస్సీ జరుపుతానని.ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇచ్చి 2.80 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారు.వేను ఇచ్చిన 43% ఫిలమెంట్ బదులు ఇచ్చి రివర్స్ పీజర్ ఇచ్చారు.ఈ విధంగా ఉద్యోగుల్ని, నిరుద్యోగుల్ని మోసం చేశారు.ఓటర్స్ తెలియచేసారు. మీరు తెలుగుదేశంపార్టీ బలపరిచిన కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించి ఈ జగన్ ప్రభుత్వానికి తగిలి బుద్ధి చెప్పాలని అన్నారు.

## దొంగ ఓట్లను నమోదు చేశారని జేసికి ఫిర్యాదు

చిత్తూరు అర్బన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ భారీగా దొంగ ఓట్లను నమోదు చేయించిందని వెంటనే విచారణ జరిపి దొంగ ఓట్లు నరికట్టాలంటూ టిడిపి నాయకులు జిల్లా ఎన్నికల సహాయ అధికారి జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఆధారాలతో కూడిన దొంగ ఓట్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దొరబాబు, రామానాయుడు, పులివర్తి నాని, సురేంద్ర కుమారులు మాట్లాడుతూ ఒక్క తిరుపతిలోనే 7వేలకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని, అలాగే చిత్తూరు జిల్లాలో అనేక ప్రాంతాల్లో అధికార పార్టీ దొంగ ఓట్లను నమోదు చేసిందని ఫిర్యాదు చేశారు. చికెన్ షాప్ డోర్ నెంబర్లు 18 ఓట్లు, కాలీ ఫ్లాట్ డోర్ నెంబర్‌తో ఎనిమిది ఓట్లు ఇలా అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్లు, సంతకాలు, అధికారుల స్టాంపులు కూడా తయారు చేయడం అధికార పార్టీ అక్రమాలకు నిదర్శనం అన్నారు. దొంగ ఓట్ల నమోదుపై కేంద్రా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## ఇల్లు కూల్చివేతపై హైకోర్టు సీరియస్

కడపలో పద్మావతిభాయ్ (80) ఇల్లు కూల్చివేతపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పటి కమీషనర్ లవన్నను కోర్టుకు పిలిపించిన హైకోర్టు జడ్జి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టి గోడకు నోటీసు అంటించి ఇల్లు ఎలా కూల్చుతారు? అని ప్రశ్నించారు. నిబంధనలు, హైకోర్టు ఉత్తర్వులు పాటించకుండా ఒక కమిషనరే ఇలా చేస్తే ఇక కోర్టులు ఎందుకు అని నిలదీశారు. సుప్రీమ్‌గా వ్యవహరిస్తే కుదరదని హెచ్చరించారు. ఎవరి రాజకీయ ప్రయోజనాల కోసమో ఇలా చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది జడ శ్రావణ్ వాదనలు వినిపించారు.

## పట్టభద్రులను ఓట్లు అడిగే అర్హత జగన్‌కు లేదు




వైఎస్సార్సీపీ నాయకులకు పట్టభద్రులను ఓట్లు అడిగే అర్హత లేదని, వాలంటీర్లు ప్రచారంలో పాల్గొంటే వీడియో తీసి వాట్సాప్ కి పంపించండి అంటూ తెలుగుయువత విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు అన్నారు. విజయనగరంలో చైతన్య బాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా, హామీలు అమలు చేయని కారణంగా ప్రజల్లోకి రాని వైఎస్సార్సీపీ నేతలు మరలా పట్టభద్రుల ఓట్లు కోసం గ్రామాల్లోకి వస్తున్నారని అన్నారు. ఓట్లు కోసం వచ్చేవారిని పట్టభద్రులు హామీలు అమలు పై ప్రశ్నించాలని కోరారు. అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం కోసం ఆసరాగా ఉంటుందని ఏర్పాటు చేసిన నిరుద్యోగ భృతి ఎత్తివేశారని, ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అసమర్థ ప్రభుత్వ పాలనలో ఉద్యోగాలు రాక అవకాశాలు లేక పట్టభద్రులు విసిగివేసారి పోయారు. ఉత్తమ భవిష్యత్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం
- భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి

## పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై సమీక్ష



పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు అధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిధి గా అనంతపురం పట్టణం భల్లా ఫంక్షన్ హాల్ నందు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్.మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ , రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్. పవన్ గౌడ్, లక్ష్మీనారాయణ రెడ్డి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప, రాయల రామయ్య కేశప్ప,హనుమంతు,పాల మల్లికార్జున, గుణశేఖర్,సంజీవ్ కుమార్, మల్లప్పగారి నాగరాజు,రవిశంకర్ గౌడ్, వీరబద్రయ్య, బద్రి వలి, శ్రీకాంత్ చౌదరి, మహమ్మద్ వలి, నెట్టికంటయ్యా, రాజేష్ నాయక్, రామాంజ నాయక్, కరూరు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని గెలిపించండి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డి అధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని నెహ్రు స్కూల్ నందు పని చేసే గ్రాడ్యుయేట్ ఉద్యోగస్తులను బీసీ జనార్ధన్ రెడ్డి కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి "భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి" కి మద్దతుగా మొదటి (1) ప్రాధాన్యతగా ఓటు వేసి వేయించి గెలిపించ గలరని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి, పట్టణ ఉపసర్పంచ్ బుర్రానుద్దీన్, నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగ అధ్యక్షులు టంగుటూరు శ్రీనయ్య, పట్టణ అధ్యక్షుడు ఖాసీం బాబు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు రాయలసీమ సలాం, పట్టణ ఉపాధ్యక్షులు దివాకర్ రెడ్డి, కలాం,బొబ్బల మద్దిలేటి రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, షబ్బీర్, శివరామిరెడ్డి, మిట్టపల్లి సుబ్బారెడ్డి,అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడులో భూమిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం



రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం, క్లస్టర్ 09, కనగానపల్లి మండల కేంద్రంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న టీడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటును భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డి గారికి వేసి గెలిపించాలని కనగానపల్లి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్, మోడల్ స్కూల్, ఎమ్ఆర్సీ స్కూల్, ఎలమెంటరీ స్కూల్ లలో ఉపాధ్యాయులను, సచివాలయం, ఏపీజీబీ బ్యాంక్, ఉద్యోగులను టిడిపి అభ్యర్థికి ఓటు వేయమని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి నెట్టెం వెంకటేష్, మండల కన్వీనర్ యాతం పోతులయ్య,ముకుంద నాయుడు,గ్రామ కమిటీ అధ్యక్షుడు కనుమూర్తి వెంకటేష్, ఎంపిటీసి బల్లే భాస్కర్,పార్లమెంట్, బీసీ సెల్ అధికార ప్రతినిధి పుజారి నాగభూషణ,తెలుగు యువత బట్టా సురేష్,నియోజకవర్గ, బీసీసెల్ పుజారి రాజాకృష్ణయాదవ్,తదితరులు పాల్గొన్నారు.



పులివెందుల మున్సిపాలిటీ పరిధి బూత్ నెంబర్ 73,74 పరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్స్ ఉన్న విశ్వభారత వీధి,వెంకటసాయినగర్, అంకాలమ్మపేట పరిధిలో పట్టణ టిడిపి అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, యూనిట్ ఇంచార్జి జవహర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డిమరియు బీసీ సెల్ నాయకుడు మచ్చా శ్రీనివాసులు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా కోరడమైనది.



శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జి శ్రీ బి కే పార్థసారథి ఆదేశాల మేరకు పెనుకొండ నగర పంచాయతీ, పెనుకొండ పట్టణం 15,16 వ వార్డుల్లో జి ఐ సి కాలనీ, వజ్రాల పేటలలో పట్టభద్రులను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచినటువంటి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రులను కోరారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని కోర్టు భవనంలో లాయర్లను కలిసి మీ అమూల్యమైన ఓటును టిడిపి తరపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి వేసి వేయించి గెలిపించాలని కోరిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.



తాడిమర్రి పంచాయతీలోని తాడిమర్రి శివంపల్లి మద్దుల చెరువు గ్రామాలలోని పట్టభద్రులను కలసి మన ఎమ్మెల్సీ అభ్యర్థి అయినా భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేయవలసిందిగా అభ్యర్థించడం జరిగినది.



ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ,యువనాయకులు పరిటాల శ్రీరామ్ అదేశాలమేరకు 14 వ వార్డు నందు, ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అభ్యర్థిస్తున్న ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు కేసగాళ్ల శ్రీనివాసులు , వార్డు ఇన్ ఛార్జ్ సాకే పోతలయ్య ,జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ గజ్జిల సుబ్రమణ్యం ,రామకృష్ణ.



నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బీసీ కాలని లో 300 మంది ఉద్యోగులను కలిసిన నంద్యాల మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరుతూ ప్రచారం .

చైతన్యరథం
https://www.telugudesam.org/

యువగళం పాదయాత్ర 39వరోజు పూలవాండ్లపల్లి క్యాంప్ సైట్ నుంచి మొదలుపెట్టాను. మదనపల్లి రూరల్ చిన తిప్పసముద్రం వద్ద 500 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తయిన సందర్భంగా టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకి హామీ ఇచ్చాను. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



# వైసిపికి చరమగీతం పాడాలి

అరాచక పాలన కొనసాగిస్తున్న వైసిపికి చరమగీతం పాడాలని టిడిపి నేత గురువారెడ్డి ఓటర్లకు పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆటవిక అసమర్థమైనటువంటి అప్రజాస్వామిక విధానాలతో జరుగుతున్నటువంటి ఈ పరిపాలనకు చమరగీతం పాడాలంటే 13 వతేదీన జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం పార్టీ బలపరచు అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి విజయం చేకూర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈరోజు సైకో పరిపాలన కొనసాగిస్తున్న ఫేక్ ముఖ్యమంత్రి ఏక్కడ అక్కడ దొంగ ఓట్లు మ నకిలీ సర్టిఫికెట్లతో నమోదు చేయడం దానికి నిదర్శనమన్నారు. తిరుపతిలో ఒకే అడ్రస్



మీద 18 ఓట్లను నమోదు చేయడం సుమారు 40% ఫేక్ ఓట్లను నమోదు చేయించి ఈ ఎన్నికల్లో తప్పుడు మార్గంలో విజయం పొందాలని ఈ ముఖ్యమంత్రి వీరి శాసనసభ్యులు పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వీరి చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఈరోజు ద్యావంతులైనటువంటి నిరుద్యోగ యువత ఉద్యోగులు మేధావులు అర్థం చేసుకుని తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.

వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి శ్యాం ప్రసాద్ రెడ్డి 2014 లో కర్ణాటక నుండి కల్తీ మద్యాన్ని తీసుకొచ్చి నెల్లూరు జిల్లాలో 9 మంది ప్రాణాలు బలిగొన్నటువంటి విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం అభ్యర్థికి కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఈ రాష్ట్ర పునర్నిర్మాణానికి భాగస్వామ్యం అయి విద్యావంతులైన విజ్ఞులైన మీరు చంద్రబాబు నాయకత్వం బలపరచాల్సిందిగా కోరారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువారెడ్డితో పాటు జిల్లా రైతు మాజీ ఉపాధ్యక్షులు డి నాగేశ్వరరావు .నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి .మండల బిసి అధ్యక్షులు మునయ్య .మండల యువత అధ్యక్షులు గుణ యాదవ్. నియోజకవర్గ టి ఎన్ టి యు సి కార్య నిర్వాహక కార్యదర్శి ప్రభాకర్ రావు. నాయకులు రమణ, సుబ్బరామిరెడ్డి, చంద్ర, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌ను మెజార్టీతో గెలిపించండి

తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ఏర్పేడు నందు రాష్ట్ర కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ సమావేశంలో అన్నారు. గురువారెడ్డి పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్నటువంటి వైసిపి ప్రభుత్వ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో యువతకి ఉద్యోగాలు కల్పించలేదని ఆనాడు పాదయాత్రలో ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రతి జనవరికి జాబ్ క్యాలెండర్ అని చెప్పి 2. 40. 000 ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట చెప్పి ఈరోజు మాట తప్పి యువతను మోసం చేయడం జరిగింది, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఒకటో తారీకు జీతాలు ఇవ్వడం వారికి కావలసినటువంటి అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం లో 13వ తారీకు వచ్చిన జీతాలు ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం అని వారు దాచుకున్న వేల కోట్ల రూపాయలను దారి మళ్లించడం ఈ వైసిపి ప్రభుత్వంలో జరిగిందని ఈ ప్రభుత్వాన్ని నిలదీశారు.

## వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని బలపరచాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నూలు టీడీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబ్బులతో ఎమ్మెల్సీ ఓట్లను కొనాలని చూస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## 'రాయలసీమ ఎమ్మెల్సీఅభ్యర్థిని గెలిపించండి'

తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని పలమనేరు నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం కొలమాసనపల్లి పంచాయతీ కొలమాసనపల్లి గ్రామంలో ఓటర్ల దగ్గరకు వెళ్లి ఓట్లను అభ్యసించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు రెడ్డి, గణేష్, సెల్వరాజ్, గిరి, స్వతంత్ర బాబు, షరీఫ్, మణి, ఆనంద, మరియు పలమనేరు రూరల్ మండల నాయకులు, పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు మళ్లీ సీఎం కావాలి



మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శు క్రవారం ఉదయం ఎమ్మిగనూరు మండలం, కె. తిమ్మాపురం గ్రామంలో టిడిపి నాయకులు అడ్వకేట్ కె. టి. మల్లికార్జున, బి. కుర్మన్న, బి. జి. చంద్రన్న ల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆరబీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు గ్రామంలో పర్యటించి పట్టభద్రులను కలిశారు. టీడీపీ అభ్యర్థిని బలపరచాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పర వీరేష్, బి. టి. చిన్న హనుమంతు, ఇ. నరసప్ప గౌడ్, బలిజ ఆటో విరేష్, టైలర్ శంకరన్న, బోయ రంగన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు ఇలా వేద్దాం...

చాలా మంది సరైన పద్ధతుల్లో ఓటు వేయకుండా తమ విలువైన ఓటు ను చెల్లని ఓటుగా వేసే అవకాశం కూడ ఉంది కాబట్టి ఓటు ఎలా వెయ్యాలి, ఎలా వేయకూడదు? అవగాహన కోసం ప్రత్యేక కథనం మీ కోసం. అలాగే అభ్యర్థులు నచ్చకపోతే నోటా ఓటును కూడా మనం ఉపయోగించుకోవచ్చు.

### ఓటు ఎలా వేయాలి

- ✓ మీకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్ మీద అభ్యర్థుల పేర్లు మరియు ఫోటోస్ ఉంటాయి.
- ✓ మీరు మొదట ప్రాధాన్యం ఇచ్చే వారికి ఎదురుగా ఉన్న బాక్సులో 1 వ నంబర్ వేయాలి.
- ✓ ఇతరులకు కూడా మీకు నచ్చిన ప్రాధాన్యత ఓటు కూడా వేయవచ్చు
- ✓ పోలింగ్ కేంద్రాల్లో ఇచ్చే పెన్ మాత్రమే వాడాలి. సొంత పెన్ వాడకూడదు.
- ✓ వెళ్లేటపుడు మీ ఐడీ ప్రూఫ్‌లు తీసుకొని వెళ్ళాలి. ఎలక్షన్ కమీషన్ నిర్ణయించే ఐడి ప్రూఫ్స్ మాత్రమే.
- ✓ బూత్ లోపలకు వెళ్ళే ముందు మీ పేరు చూసుకుని సంతకం పెట్టాలి.
- ✓ బూత్ బయట ఓటర్ లిస్టులో మీ పేరు మరియు క్రమ సంఖ్య చూసుకోండి.

### ఎలా వేయకూడదు?

- ✗ మీ సొంత పెన్ వాడకూడదు
- ✗ అభ్యర్థుల అందరికీ ఒకటే నంబర్ ఇవ్వకూడదు
- ✗ ఒకటి అని రాయకూడదు.ఇంగ్లీష్‌లో కూడా వన్ అని రాయకూడదు. అంకెలోనే రాయాలి ఉదాహరణకు 1
- ✗ బ్యాలెట్ పేపర్‌లో ఎక్కువ పేర్లు ఉంటాయి. ఆ పేర్లలో మీకు నచ్చిన వారికి 1 వ నంబర్ వెయ్యాలి.
- ✗ బ్యాలేట్ పేపర్ వారు చెప్పే పద్ధతులలో ఫోల్డ్ చేసి వేయక పోతే ఇన్వాలిడ్‌గా తీసుకుంటారు.
- ✗ ఖాళీగా పేపర్ వేయరాదు.
- ✗ మీరు ఇచ్చే నంబర్స్ గట్టిగా పెన్‌తో రుద్దకూడదు.
- ✗ అభ్యర్థి పేరు మరియు బాక్స్ ప్రక్కన కాకుండా మరే ఇతర ప్రదేశాలలో వేసినా ఓటు చెల్లదు.
- ✗ మీ ఇచ్చిన బ్యాలెట్ పేపర్ నందు 1 ప్రాధాన్యత ఓటు వేయకుండా మిగతా నంబర్స్ వేస్తే ఓట్ చెల్లదు.

## వైసిపి ప్రభుత్వం మరో డైవర్షన్ స్కీం

ఉద్యోగుల విషయంలో వైసీపీ సర్కార్ చాలా దుర్మార్గంగా ప్రవర్తిస్తుందని చెప్పాలి. జీతాలు, పెన్షన్లు సకాలంలో ఇవ్వకుండా వారిని నానా ఇక్కట్లకు గురి చేస్తుంది. పిఆర్సి ఎరియర్స్, జిపిఎఫ్ సొమ్ములు ఇవ్వాలని ఆందోళన బాట పట్టిన ఉద్యోగులను అయోమయానికి గురి చేసే విధంగా వైసిపి ప్రభుత్వం మరో నాటకానికి తెర లేపింది. ఉద్యోగాల సంఘాల మధ్య చిచ్చు పెట్టి తమాషా చూస్తున్న వైసీపీ సర్కార్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వాలన్న నిబంధనను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇప్పుడు ఉద్యోగుల ఆందోళన హెచ్చరిక నేపథ్యంలో వారిని ఇరకాటంలో పెట్టేందుకు మార్చి నెల జీతాలకు సంబంధించి మరో మెలిక పెట్టింది. మార్చి నెల జీతాల బిల్లులు పెట్టొదని ఆదేశాలు జారీ చేసింది. దీనికి రకరకాల సాకులు చెబుతోంది. డిసెంబర్‌లో 22వ తేదీన గానీ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో జీతాలు, పెన్షన్లు ఇవ్వలేకపోయారు. జనవరి జీతాలు నెల మధ్య వరకు పడుతూనే ఉన్నాయి. ఫిబ్రవరి నెల జీతాలు పడటానికి 12వ తేదీ వరకు పట్టింది. మార్చిలోను పడుతూనే ఉన్నాయి. మరి ఏప్రిల్ పరిస్థితి ఏమిటంటూ ఉద్యోగుల్లో అప్పుడే ఆందోళన మొదలైంది. ప్రభుత్వం బిల్లుల సిరీస్ పేరుతో పెట్టిన మెలిక ఇందుకు కారణంగా చెప్పాలి. ఆర్థిక సంవత్సరం మారుతున్నందున 2023 సిరీస్ వచ్చేదాకా జీతాలతో సహా ఏ బిల్లులు పెట్టొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎప్పుడూ లేని ఈ మెలిక చెల్లింపులు వాయిదా వేసేందుకు వేసిన ఎత్తుగడగా ప్రభుత్వ ఉద్యోగులు భావిస్తున్నారు. అందిన చోటల్లా ఇష్టమొచ్చిన రీతిలో ఎడా, పెడా అప్పులు చేసిన వైసీపీ సర్కార్ పీకలోతు కష్టాల్లో ఇరుక్కుంది. కొత్త అప్పులు పుడితేనే సిబ్బందికి వేతనాలు, పెన్షన్లు ఇతర చెల్లింపులు జరిగే పరిస్థితి ఏర్పడింది. మార్చి నెల ఇంకా సగం కూడా పూర్తి కాలేదు అప్పుడే అప్పుల పరిమితి దాటిపోయింది. మళ్ళీ కొత్త అప్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తుందా లేదా అన్నది సందేహం. ఇదో కోణం అయితే ఉద్యోగుల ఉద్యమాన్ని నీరు గార్చేందుకు వైసిపి ప్రభుత్వం ఈ డైవర్షన్స్ స్కీంను రూపొందించినట్లు భావించడంలో ఎటువంటి అనుమానం లేదు. మైండ్ గేమ్ ఆడటం బాగా అలవాటు చేసుకునే జగన్‌కు ఇవేమీ కొత్త కాదు. ప్రభుత్వ పరంగా ఏదైనా సమస్య వచ్చినప్పుడల్లా మరో సమస్యను సృష్టించి ప్రజల దృష్టిని అటువైపు మరల్చడం ఎలాగన్నది వైసీపీ ప్రభుత్వానికి బాగా తెలుసు. ఇటువంటి సలహాలు ఇవ్వడానికే కదా ప్రజాధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేస్తూ సలహాదారులు నియమించుకోంటుంది. గత ఏడాది పిఆర్సి డిమాండ్లపై ఉద్యోగులు ఉద్యమిస్తున్న సమయంలోనూ ప్రభుత్వం ఇటువంటి డైవర్షన్స్ స్కీమునే అమలు చేసింది. వారాలు గడిచిన జీతాలు ఇవ్వకుండా ఆపి ఉద్యోగుల అజెండాలో సకాలంలో జీతాలు ఇవ్వండి అంటూ మహా ప్రభో అనే డిమాండ్ మొదట పెట్టుకునేలా చేసింది. 2023 ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం మొదలవుతుంది. అంటే కొత్త అప్పులు చేయడానికి కేంద్రం అనుమతిస్తుందని ప్రభుత్వం భావిస్తున్నదని. అనుమతి వచ్చాక జీతాలు పెన్షన్ బిల్లులు పెట్టుకోమని చెప్పే అవకాశాలు ఉన్నాయని ఉద్యోగులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పుడు కొత్త అప్పులు ఎప్పుడు పడితే అప్పుడు జీతాలు, పెన్షన్లు పడుతున్నాయి కాబట్టి ఇప్పుడు కూడా అదే విధంగా జరగవచ్చన్నది ఉద్యోగుల భావన.

## మదనపల్లి జిల్లా కాకుండా అడ్డుకుంది పెద్దిరెడ్డి కుటుంబమే

- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి



పెద్దిరెడ్డి కుటుంబం మదనపల్లిని కావాలనే జిల్లాగా చేయకుండా అడ్డుకున్నారు. పుంగనూరు, తంబళ్లపల్లికి పరిశ్రమలు రాకుండా  అడ్డుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కరువయ్యేలా చేశారు. పెద్దిరెడ్డి అక్రమాలు, అవినీతి అంతా ఇంతా కాదు. జిల్లా అభివృద్ధిపై మీడియా సమక్షంలో ఈనెల 12వ తేదీ చర్చకు సిద్ధమా? శివశక్తి డైరీ ద్వారా రైతులను పెద్దిరెడ్డి కుటుంబం దోచుకుంటోంది. శివశక్తి డైరీ బాధితులతో చర్చించేందుకు మిథున్ రెడ్డి సిద్ధమా? ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ను దోచుకోవడం తప్ప జిల్లాకు చేసిందేమిటి? చిత్తూరు జిల్లాకు పట్టిన శని మిథున్ రెడ్డి. శివశక్తి డైరీలో బాధితులను 12వ తేదీ పిలిపిస్తాం.. వారికి మిథున్ రెడ్డి సమాధానం చెప్పాలని సవాల్ చేస్తున్నాం. మదనపల్లిని కావాలనే జిల్లా చేయకుండా అడ్డుకున్నారు.. దీనిపై కూడా చర్చకు సిద్ధం.

పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలకు పరిశ్రమలు రాకుండా పెద్దిరెడ్డి కుటుంబం అడ్డుకుంది. యువతకు ఉపాధి అవకాశాలు, పెద్దిరెడ్డి అక్రమాలు, అవినీతి.. జిల్లా అభివృద్ధిపై మీడియా సమక్షంలో ఈనెల 12వ తేదీ చర్చకు సిద్ధంగా ఉన్నాం. దమ్ముంటే మిథున్ రెడ్డి చర్చకు రావాలని సవాల్ చేస్తున్నాం చర్చకు వస్తారా? అని  మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ప్రశ్నంచారు.

**రాజంపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ గంటా నరహరి :** ఈ నాలుగు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలపాలి.  కలెక్షన్లే పరమావధిగా ఎంచుకుని రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టులతో కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచేశారు.

రాజంపేట పార్లమెంటును వదిలేసి రాష్ట్రమంతా తిరుగుతూ.. దేశంలోని డబ్బంతా దాచడమే పనిగా పెట్టుకున్నారు. జగన్ పాదయాత్ర సమయంలో మదనపల్లె నుండి బెంగళూరుకు రైల్వే లైను వేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ హామీగానే మిగిలిపోయింది. శాండ్, మైన్ ను శేఖర్ రెడ్డికి అప్పగించి కలెక్షన్ కింగ్ గా మారారు.  2024లో చంద్రబాబునాయుడు తప్పక ముఖ్యమంత్రి అవుతారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నుంచే జగన్ పతనం ప్రారంభం !

- టిడిపి అభ్యర్థులు విజయం ఖాయం -

రాష్ట్రంలో మూడు పట్టభద్రులు, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలను వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్ గా భావించాలి. పెద్దల సభలోని మేధావుల స్థానాలకు జరుగనున్న ఈ ఎన్నికలు జగన్ పాలన పట్ల ఉద్యోగులు, నిరుద్యోగులు ఉపాధ్యాయులలో ఉన్న వ్యతిరేకతకు అద్దం పట్టనున్నది. ఎన్నికలు జరిగే  ఈ ఐదు స్థానాలు 108 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ఉన్నాయి. కాబట్టి ఈ స్థానాలలో మేధావులు ఇచ్చే తీర్పు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇవ్వబోయే తీర్పుకు సంకేతంగా చెప్పవచ్చు. పశ్చిమ రాయలసీమగా పిలువబడే ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం నియోజకవర్గంలో ఒక పట్టభద్రుల స్థానం, ఒక ఉపాధ్యాయ స్థానం ఉంది. అలాగే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పరిధిలోని తూర్పు రాయలసీమ నియోజక వర్గంలోను ఒక పట్టభద్రుల స్థానం, ఒక ఉపాధ్యాయ స్థానం ఉంది. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం కలసిన ఉత్తరాంధ్ర నియోజక వర్గంలో ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుగుతాయి. ఇందులో టిడిపి మూడు పట్టభద్రుల స్థానాలకు మాత్రమే పోటీ పెట్టింది. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, తూర్పు రాయలసీమ నుంచి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఉత్తరాంధ్ర నుంచి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు రంగంలో ఉన్నారు. ఉపాధ్యాయ స్థానాలలో పోటీకి దూరంగా ఉంటూ వైకాపాను ఓడించేందుకు కృషి చేస్తున్నది. మూడు పట్టభద్రుల స్థానాలలో టిడిపి అభ్యర్థులు గెలుపు తథ్యం అన్న మాట ప్రతి నోట వినిపిస్తున్నది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా సాగించిన ఉన్నత పాలనను అందరూ గుర్తు చేసుకుంటున్నారు. జగన్ మోహన్ రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకు ఎదురవుతున్న అనేక సమస్యలు అన్ని వర్గాలను కలవర పరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు వైకాపా నిలబెట్టిన అభ్యర్థులను ఓడించాలని నిర్ణయించుకున్నారని స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పాలనలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల అనేక విధాలుగా నష్టపోయారు. 27% ఐ ఆర్ ఇచ్చి పి ఆర్ సి ఫిట్మెంట్ ను 23 శాతానికి కుదించడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజులలో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పిన జగన్ నాలుగేళ్ళు అవుతున్నా పట్టించుకోలేదు. ఐదు డీఏ ల అరియర్స్ ను, పీఆర్సీ అరియర్స్ ఇంతవరకు జమచేయకపోవడం వల్ల ఉద్యోగులు అసహనంతో ఉన్నారు. ఒకటో తేదీన రావలసిన జీతాన్ని ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తుండ పట్ల ప్రతి ఉద్యోగి రగిలిపోతున్నారు. 1998 డిఎస్సి క్వాలిఫైడ్ టీచర్లకు ఇదిగో అదిగో అంటూ పోస్టింగ్లు ఇస్తామని మభ్య పెట్టడం వల్ల ఆ వర్గాలు ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. అలాగే అనేక అపరిష్కృత  సమస్యల వల్ల అన్ని వర్గాల ఉద్యోగులు ప్రభుత్వంపై కోపంతో ఉన్నారు. చంద్రబాబు పాలనలో పలు పరిశ్రమలు  రావడం వల్ల నిరుద్యోగ సమస్య కొంత వరకు తగ్గింది. అయితే జగన్ పాలన వల్ల కొత్త పరిశ్రమలు రాక పోగా ఉన్నవి పొరుగు రాష్ట్రాలకు తరలి పోతున్నాయి. నిరుద్యోగులు బ్రతుకు తెరువు కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ పట్టభద్రులు టిడిపి అభ్యర్థులకు ఓట్లు వేసి జగన్ కు బుద్ధి చెప్పాలని భావిస్తున్నారు. ఓటమి భయంతో జగన్, అతని మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు అడ్డదారులు తొక్కి ఓటమి నుంచి బయట పడాలని చూస్తున్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు ఓటుకు ఐదు వేలు పంపిణీ చేశారని తెలిసింది.డబ్బు తీసుకుని ఓటు వేయడం హీనమైన చర్య అని తెలిసినప్పటికి వేధింపులకు భయపడి డబ్బు తీసుకుంటున్నామని కొందరు మిత్రులు చెప్పారు. అయితే ఓటు మాత్రం వైకాపా అభ్యర్థులకు వ్యతిరేకంగా వేస్తామని వారు చెప్పారు. కాగా శుక్రవారం నుంచి పట్టభద్రులకు కూడా ఓటుకు రెండు నుంచి ఐదు వేల రూపాయల వరకు పంపిణీ చేయడానికి  వైకాపా నేతలు సిద్ధమవుతున్నారు. వైకాపా బలపరుస్తున్న  ఉపాధ్యాయుల అభ్యర్థులు 10 కోట్లు, పట్టభద్రుల అభ్యర్థులు 100 కోట్లు, అవసరమైతే మరింత ఖర్చు పెట్టడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇప్పటికే వైకాపా వారు వేలాది బోగస్ ఓట్లను చేర్పించి ఉన్నారు.అయితే టిడిపి నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా బోగస్ ఓట్లు, ఇతర అడ్డగోలు వ్యవహారాలను అడ్డుకుంటున్నారు. ప్రతి టిడిపి కార్యకర్త వైకాపా ఆగడాలపై ఎదురొడ్డి పోరాడడానికి సిద్దంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో వైకాపా ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా మూడు పట్టభద్రుల స్థానాలలో టిడిపి అభ్యర్థుల విజయం ఖాయం . ఉపాధ్యాయ స్థానాలలో కూడా వైకాపా ఓటమి తథ్యం.



డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి,
రాష్ట్ర అధికార ప్రతినిధి


ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం, గొప్ప మహిళా సంఘ సంస్కర్త స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషిచేసిన తొలితరం ఉద్యమకారిణి శ్రీమతి సావిత్రిబాయిపూలే గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి



## ఇది రాక్షస ప్రభుత్వం: కన్నా లక్ష్మీనారాయణ



సీఎం జగన్ చేస్తున్న అరాచకం ఆపాలని మాజీ మంత్రి, టీడీపి నేత కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది రాక్షస ప్రభుత్వం. జగన్ అరాచక పాలన కొనసాగిస్తున్నారన్నారు. దమ్ముంటే రాజకీయం చేయండి.. బూతులు తిట్టించి రాజకీయాలు చేయవద్దని హితువు పలికారు. తప్పుడు కేసులు పెట్టి ఓ రిటైర్డ్ ఐఏఎస్ ను ఢిల్లీ నుండి తీసుకు వచ్చి కొడతారా? అని ప్రశ్నించారు. సీనియర్ మాజీ ఐఏఎస్ శ్రీకాంత్‌ను ప్రభుత్వం వేధిస్తుందన్నారు. పోలీసు వ్యవస్థను దిగ జార్చి కొంతమంది అధికారులు ఈ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్నారని మండిపడ్డారు. నేను మంత్రిగా ఐదుగురు ముఖ్యమంత్రుల వద్ద 14 ఏళ్లు పని చేశాను. ఇలా సీఐడీను అడ్డం పెట్టి వేధించే ఇలాంటి సీఎంను ఎక్కడ చూడలేదన్నారు. సీఎం జగన్ చేస్తున్న అరాచకం ఆపాలన్నారు. జగన్ బాబాయ్ కేసు లో సీబీఐ ఏం చెప్తుంది జగన్‌కు వినపడటం లేదా అని సూటిగా ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వంలో మూడు లక్షల కోట్లు అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు..ఒక్క ఆధారం ఐనా నిరూపించ గలిగారా అని ప్రశ్నించారు.

## వైసిపివి డైవర్షన్ పాలిటిక్స్: చినరాజప్ప



వైసీపీ పాలన, పోలీసుల తీరుపై మాజీ హెూం మంత్రి చినరాజప్ప మండిపడ్డారు. గత ప్రభుత్వంలో అన్నీ స్పష్టంగా ఉన్నా కూడా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. బాబాయి హత్య కేసును పక్క దారి పట్టించేందుకు సీఐడీతో రిటైర్డ్ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వివేకా హత్యపై నిజానిజాలు తేలుతున్న సమయంలో సీఐడీ భాస్కర్ అనే సీమెన్స్ ఉద్యోగిని అరెస్ట్ చేస్తే కోర్టు రిమాండును రిజెక్ట్ చేసింది.రూ. 370 కోట్లు ఎక్కడికి వెళ్ళాయో సీఐడీ తేల్చలేకపోయింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో సీఐడీకి సంబంధం లేదు. ఇది జీఎస్టీ కేసు దీనిపై ఈడి దర్యాప్తు చేస్తోంది.అర్జా శ్రీకాంత్ ఏ ఫైల్ పైనా సంతకం చేయలేదు. తాడేపల్లి ఆదేశాలను పాటిస్తున్న అధికారులకు కూడా అదే గతి పడుతుంది.స్కిల్ డెవలప్మెంట్ కేసులో పద్ధతి ప్రకారం టీడీపీపై బురద జల్లుతున్నారు . అర్జా శ్రీకాంత్ ను సీసీ కెమెరాలు, న్యాయవాదుల సమక్షంలో విచారణ చేయాలి. ఈ విషయంలో చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే కోర్టులో ద్వారా పరిష్కారం కోరతామని అన్నారు.

## జగన్ డైరెక్షన్‌లోనే మైనింగ్ దోపిడీలు: ప్రత్తిపాటి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ డైరెక్షన్‌లోనే ఎమ్మెల్యేలు, మంత్రులు ఇసుక మైనింగ్‌ను విచ్చిలవిడిగా దోచేస్తున్నారని మండిపడ్డారు. ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక మైనింగ్ మంత్రులు ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా దోచేస్తున్నారన్నారు. ప్రకాశం, గుంటూరు జిల్లాలో అడ్డు అపు లేకుండా ఒక ప్రైవేట్ సైన్యాన్ని పెట్టుకొని దోచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇసుక మైనింగ్ రూపంలో రావలసిన ఆదాయాన్ని గండి కొట్టే విధంగా మంత్రులకు ఎమ్మెల్యేలకు దోచుకోమని జగన్మోహన్ రెడ్డి ఫ్రీ హ్యాండ్ ఇచ్చినట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ఉదాహరణకు చిలకలూరిపేట నియోజకవర్గంలో గుంటూరు ప్రకాశం జిల్లాలో సరిహద్దులలో లారీలు దాటించి నందుకు ప్రభుత్వానికి కట్టాల్సిన సొమ్ము కట్టకుండా విచ్చలవిడిగా దోచేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలు, మంత్రులను. మీ ఇష్టానుసారంగా దోచుకోండి అనే విధంగా చెప్పాడు అనడానికి ఇంతకన్నా ఉదాహరణ ఏమి కావాలన్నారు. రాష్ట్ర సంపదకు సంబంధించిన ఓనర్లను మద్యం కావచ్చు మైనింగ్ కావచ్చు ఇసుక రాష్ట్ర సంపద సృష్టించే ఏమైనా సరే. ఇష్టం వచ్చినట్టు. జగన్ రెడ్డి డైరెక్షన్ లోనే ఈ మంత్రులు ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారు అంటూ జగన్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు.

## అధికార దుర్వినియోగం చేస్తున్న వైసిపి: వెంకట్రావు



ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని మాజీ మంత్రి కళా వెంకట్రావు అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ కానివాళ్ళు ఎవరుకూడ ఏజెంట్లుగా ఉండటానికి వీల్లేదన్నారు. కొంతమంది ఇండిపెండెంట్ క్యాండిట్లను పెట్టి వాళ్ల ద్వారా అరాచక శక్తులను లోపల కూర్చొని పెట్టడానికి ఒక ప్రయత్నం జరుగుతుందన్నారు. గ్రాడ్యుయేషన్ కాని వాళ్ళ బోగస్ సర్టిఫికెట్లతో వాళ్లని ఓటర్లుగా నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి ఈ అరాచక ప్రభుత్వానికి, జగన్మోహన్ రెడ్డికి కనువిప్పు వచ్చేలా చేయాలన్నారు. ఆటవిక ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా ఉత్తరాంధ్రా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్.వేపాడ చిరంజీవి రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఆవశ్యకత ఓటరు మహాశయులపై ఉందన్నారు. ఉత్తరాంధ్రా గ్రాడ్యుయేట్ ఓటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు టీడిపి బలపరిచిన అభ్యర్థిని అఖండ మెజారిటీ తో గెలిపించి శాసన మండలిలో ఉత్తరాంధ్రా గళం వినిపించి సీఎం జగన్‌కు కనువిప్పు కలిగించాలన్నారు.

## విశాఖలో టీడీపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాఖ జిల్లా పరిషత్ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి, టీడీపీ నేత పల్లా శ్రీనివాస్, శ్రీ భరత్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు సాధారణవి కావని... పట్టభద్రుల ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవని తెలిపారు. మూడు జిల్లాల్లో ఎంతో మంది పట్టభద్రులు ఉన్నారో.. అందరూ కలిసి ఓటు వేయాలని కోరారు. పట్టభద్రుల మౌనం మంచిది కాదని తెలిపారు. ఉద్యోగులు నిరుద్యోగులు ఎన్నో సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వానికి చెంప పెట్టు విధంగా ఈ ఎన్నికలు జరగాలని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతుల ఎన్నికలన్నారు. మూడు జిల్లాల్లో విద్యా వంతులు ఉన్నారని తెలిపారు. వీరంతా ఆలోచించి ఓటు వేయాలని.... నిరుద్యోగులు నేడు చాలా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

శ్రీ భరత్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటింగ్ శాతం పెరగాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు. ఓటు వేయకుండా ఉండకూడదని.. పట్టభద్రుల హక్కుల కోసమే ఈ ఓటు అని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల మోసం చేసిందని భరత్ మండిపడ్డారు.

## వైసిపికి ఓట్లు అడిగే అర్హత లేదు: చైతన్య బాబు



వైసిపి నేతలకు ఎమ్మెల్సీ ఓట్లు అడిగే అర్హత లేదని తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు అన్నారు .ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా, హామీలు అమలు చేయని కారణంగా ప్రజల్లోకి రాని వైసిపి నేతలు మరలా పట్టభద్రుల ఓట్లు కోసం గ్రామాల్లోకి వస్తున్నారని అన్నారు. ఓట్లు కోసం వచ్చేవారిని పట్టభద్రులు హామీలు అమలుపై ప్రశ్నించాలని కోరారు. అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం కోసం ఆసరాగా ఉంటుందని ఏర్పాటు చేసిన నిరుద్యోగ భృతి ఎత్తివేశారని, ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, ఖాళీగా ఉన్న 2. 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. నాలుగేళ్లలో ఒకే ఒకసారి 10, 145 ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, అవి కూడా ఏ మేరకు భర్తీ చేశారో తెలియని పరిస్థితి అని అన్నారు. ఉద్యోగులకు వారం రోజుల్లో సిపీఎస్ రద్దు చేస్తానని హామీగా ఇచ్చిన ఆయన ఇప్పటికీ దాని పై స్పష్టత లేకుండా ఉద్యోగులతో ఆడుకుంటున్నారని అన్నారు. అందుకే పట్టభద్రులు అందరూ ఈ ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెబుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని, పీడీఎఫ్ అభ్యర్థులకు రెండవ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. వాలంటీర్లు ఎన్నికలకు దూరంగా ఉండాలని ఎన్నికల కమీషన్ పదే పదే హెచ్చరిస్తున్నా వైసిపి నాయకులు మాత్రం వారి ద్వారా ఓట్లు అడుగుతు న్నారని , విజయనగరం పార్లమెంట్ పరిధిలో వాలంటీర్లు ఓట్లు అడగటానికి వేస్తే వీడియోలు తీసి 9701647421 నంబర్ కి వాట్సాప్ చేసి, తమ దృష్టికి తీసుకుని రావాలని కోరారు.

## టీడీపితోనే రాష్ట్రాభివృద్ధి



పలాస మండలం అల్లుకోలలో టీడీపి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిడిపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గౌత శిరీష, పి విఠల్, పి పాపారావు, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, యస్ సోమేశ్వరరావు, పి గిరిధర్, జి బాబురావు, శాంతమ్మ, హరిక్రిష్ణ, పి సాంబమూర్తి, పి డిల్లేశ్వరరావు, పి రమణమూర్తి, ఆర్ హరి, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

సీఐఎస్ఎఫ్ 1969లో స్థాపించబడి, కీలకమైన ప్రభుత్వ, పారిశ్రామిక భవనాల భద్రతకు బాధ్యత వహిస్తూ, 24 గంటలు పనిచేస్తూ, తన భుజాలపై ఉన్న బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తుంది.

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి



# తేజస్వి ఢిల్లీ ఇంటిపై దాడి బిహార్‌ను జల్లెడేస్తున్న ఈడీ

ఉద్యోగాల కోసం భూములు 'స్కామ్ కేసులో ఢిల్లీలోని బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఇంటిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు ప్రారంభించినట్లు తెలిసింది. ఈ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ విచారణలో భాగంగా మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ ముగ్గురు కుమార్తెలు, ఆర్జేడీ నేతల నివాసాలు సహా బిహార్‌లోని పలు నగరాలు, ఇతర ప్రదేశాల్లో శుక్రవారం కూడా ఈడీ సోదాలు నిర్వహించినట్లు సమాచారం. బిహార్ రాష్ట్రంలో ఈడీ సోదాలతో పలు ప్రాంతాల్లో జల్లెడేసింది. బిహార్‌లోని పలు నగరాల్లో సోదాలు నిర్వహిస్తోంది. పాట్నా, ఫుల్వారీ షరీఫ్ వంటి పట్టణాల్లో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ)తో సంబంధం ఉన్న కొందరు నేతలపై సోదాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. కాగా, లాలూ యాదవ్‌పై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేయడాన్ని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తప్పుపట్టారు. శుక్రవారం కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగావంధీని కలిసేందుకు శుక్రవారం నితీశ్ ఢిల్లీ వచ్చారు. ఎడముఖం, పెడముఖంగా ఉన్న కాంగ్రెస్, ఆప్‌ను ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు నితిశ్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఢిల్లీ చేరుకున్నారు. ఉద్యోగాల కోసం భూముల స్కామ్ కేసులో ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రులు లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీదేవిలను ఈడీ ప్రశ్నించింది.



ఉద్యోగాల కుంభకోణం: బీహార్ మాజీ సీఎం రబ్రీ దేవి ఇంటికి సీబీఐ పర్యటన ఉద్యోగాల కోసం భూమి కేసు:

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌ను సీబీఐ ప్రశ్నిస్తోంది. శుక్రవారం ఇదే కేసుకు సంబంధించి రాష్ట్రంలోని పలు నగరాల్లో దాడులు కొనసాగిస్తోంది. పలువురి ఇళ్లలో సోదాలే నిర్వహిస్తోంది. పాట్నా, ఫుల్వారీ షరీఫ్ వంటి పట్టణాల్లో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ)తో సంబంధం ఉన్న కొందరు నేతలపై సోదాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. లాలూ యాదవ్ కుటుంబానికి, ఆయన సహచరులకు బహుమతిగా ఇచ్చిన లేదా తక్కువ ధరలకు విక్రయించిన భూములకు బదులుగా రైల్వేలో ఉద్యోగం ఇచ్చిన వ్యక్తులకు సంబంధించినది ఈ కేసు అని వారు తెలిపారు. లాలూ, రబ్రీలతో పాటు మొత్తం 14 మందిపై నేరపూరిత కుట్ర, అవినీతి నిరోధక చట్టంలోని నిబంధనల కింద సీబీఐ ఛార్జ్ షీట్ దాఖలు చేసింది.

# ఆఫీసుల ఎదుట బెంగాల్ ఉద్యోగుల బైఠాయింపు

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగులకు చెందిన కొన్ని సంస్థలు శుక్రవారం పిలుపునిచ్చిన రోజు లాంగ్ సమ్మె ప్రారంభమైనందున డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ) పెంపును డిమాండ్ చేస్తూ ప్రదర్శనకారులు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల గేట్ల ముందు పికెటింగ్ చేశారు. రైటర్స్ బిల్డింగ్, బికాష్ భవన్, ఖాద్య భవన్, స్వస్థ భవన్, కోల్‌కతా మునిసిపల్ కార్పొరేషన్ వంటి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల గేట్ల ఎదుట ఆందోళనకారులు బైఠాయించారు. జిల్లా కేంద్రమైన పట్టణ బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ఇతర రోజుల కంటే హాజరయ్యే వారి సంఖ్య తక్కువగా ఉండడంతో ఇలాంటి దృశ్యాలు కనిపించాయి. ఉద్యోగుల ఆందోళన వల్ల పనిపై ఎలాంటి ప్రభావం పడలేదని, ఉద్యోగులు కార్యాలయానికి హాజరయ్యారని అధికారిక వర్గాలు తెలిపాయి. మేదినీపూర్ కళాశాల, పశ్చిమ్ మేదినిపూర్, ఉత్తర బెంగాల్ విశ్వవిద్యాలయం, సిలిగురి, శిక్షాభవన్‌లో, డిఎస్ఓ, బీజేపీకి చెందిన ఆందోళనకారులు వరుసగా ప్రధాన ద్వారం వద్ద నినాదాలు చేస్తూ ఉదయం 10 గంటల ప్రాంతంలో విద్యార్థులు, ఉద్యోగులు కార్యాలయంలోకి రాకుండా బలవంతంగా అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అధికార పార్టీ మద్దతుదారులకు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పిలుపునిచ్చిన సమ్మెకు మద్దతు ఇస్తున్నాయి.

## ప్రతిపక్షంలో విపక్షం: పవార్ నిర్ణయం తెచ్చిన తంటా

సోమవారం నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండో సెషన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతిపక్ష శిబిరంలో గందరగోళం నెలకొంది. నాగాలాండ్‌లో పాలక ఎన్‌డిపిపి-బిజెపి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ శరద్ పవార్ చేసిన ప్రకటన విపక్షంలో విభేదాలు బయటపెట్టింది. నాగాలాండ్‌లో ఎన్‌సిపి తరఫున ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. నాగాలాండ్ "విశాల ప్రయోజనాల దృష్ట్యా" రాష్ట్రంలోని ఎన్‌డిపిపి-బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇస్తారని బుధవారం ప్రకటించారు. నాగాలాండ్‌లో ఎన్‌డిపిపి-బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సంబంధించి ఎన్‌సిపి మనసు మార్చుకోవడంపై ప్రతిపక్ష పార్టీలు ఇంకా స్పందించనప్పటికీ, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎఐఎంఐఎం ఎన్‌సిపి మరియు దాని "లౌకిక" సహచరులపై విరుచుకుపడింది.

## ఆ పాసింజర్ సిబ్బంది అంతా మహిళలే!

ఆ పాసింజర్ రైలులో అంతా మహిళా సిబ్బందే! 2.35 గంటల ప్రయాణంలో వందలాది మంది ప్రయాణికులతో రైలు రాంచీ నుంచి టోరీకి 14 స్టాపేజ్‌లతో 110కి.మీ ప్రయాణించి తిరిగి వస్తుంది. బుధవారం ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాంచీ-టోరీ పాసింజర్ రైలును శుక్రవారం మొత్తం మహిళా సిబ్బంది నడిపారని ఒక అధికారి తెలిపారు. హోలీ పండుగ సందర్భంగా మహిళా దినోత్సవం కావడంతో శుక్రవారం మహిళా సిబ్బందితో రైలు నడపాలని నిర్ణయించినట్లు రైల్వే అధికారి తెలిపారు.

## ద్వైపాక్షిక సహకారంపై దృష్టి: అల్బనీస్



వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, కీలకమైన ఖనిజాల రంగాలు సహా మొత్తం ద్వైపాక్షిక మైత్రిని, సహకారాన్ని పెంపొందించడంపై దృష్టి సారించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో విస్తృత చర్చలు జరిపారు. అహ్మదాబాద్, ముంబైల్లో కార్యక్రమాలు ముగించుకుని ఆస్ట్రేలియా ప్రధాని గురువారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. 'ఆస్ట్రేలియా, భారతదేశం గొప్ప స్నేహితులు. మేము భాగస్వాములం. మేము ప్రతిరోజు ఆ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టంగా నిర్మిస్తున్నా'మని అల్బనీస్ శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో తనకు జరిగిన స్వాగత కార్యక్రమంలో చెప్పారు. కాన్‌బెర్రా సంస్కృతి, ఆర్థిక సంబంధాలతో పాటు భద్రత రంగాల్లో బలమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి భారత్‌తో సహకరించాలని కోరుకుంటున్నట్లు ఆస్ట్రేలియా ప్రధాని చెప్పారు. "మేము క్రికెట్ మైదానంలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండటానికి పోటీపడుతున్నాం, అయితే కలిసి మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తున్నా'మని ఆయన అన్నారు.

## న్యూయార్క్ టైమ్స్ అబద్ధాల పుట్ట: అనురాగ్ ఠాకూర్

కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛపై న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన అభిప్రాయాన్ని కల్పితమని కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రి అనురాగ్ ఠాకూర్ ధ్వజమెత్తారు. భారతదేశం గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందనని శుక్రవారం పత్రికపై నిప్పులు చెరిగారు. 'న్యూయార్క్ టైమ్స్ చాలాకాలం క్రితం భారతదేశం గురించి ఏదైనా ప్రచురిస్తున్నప్పుడు తటస్థ వైఖరి ప్రదర్శించడం మానుకుంది. కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛపై న్యూయార్క్ వ్యక్తంచేసిన అభిప్రాయం అభూతకల్పనని ఆయన కొట్టిపారేశారు. కొన్ని విదేశీ పత్రికలు పనిగట్టుకుని ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన మన ప్రధాని నరేంద్ర మోదీ గురించి చేస్తున్న అసత్య ప్రచారాలకు ఇది కూడా కొనసాగింపేనని ఆయన వ్యాఖ్యానించారు. ఇటువంటి అసత్య ప్రచారాలు ఎక్కువ కాలం నిలవవని ఆయన వ్యాఖ్యానించారు. కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛపై ఆరోపణపై అమెరికా ఆధారిత వార్తాపత్రిక అభిప్రాయం ప్రచురించిన తర్వాత ఠాకూర్ తీవ్రంగా ఖండించారు.

## సాయి రిసార్ట్ కుంభకోణం: సదానంద్ కదమ్‌ను ప్రశ్నించిన ఈడీ

దాపోలి సాయి రిసార్ట్ కుంభకోణంలో మాజీ మంత్రి, శివసేన (యుబిటి) నాయకుడు అనిల్ పరబ్ స్నేహితుడు, వ్యాపారవేత్త సదానంద్ కదమ్‌ను శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారిస్తోంది. కదమ్‌కు సంబంధించిన సమాచారాన్ని భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడు కిరీట్ సోమయ్య వెల్లడించారు. కదమ్ శివసేన మాజీ ఎంపీ రాందాస్ కదమ్ సోదరుడు. వివరాల ప్రకారం ఈడీ అధికారులు తమ కార్యాలయంలో కదమ్‌ను విచారిస్తున్నారు.

## ఆలయాల ధ్వంసం విచారకరం: ఆస్ట్రేలియా ప్రధానితో మోదీ

ఖలిస్థానీ శక్తులు ఆలయ విధ్వంసానికి పాల్పడుతున్నారనే అంశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ప్రస్తావించారు. విధ్వంస ఘటనల తర్వాత భారతీయ సమాజానికి భద్రత కల్పిస్తామని ఆస్ట్రేలియా ప్రధాని హామీ ఇచ్చారని ప్రధాని మోదీ అన్నారు. ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి సంయుక్త విలేకరుల సమావేశంలో పిఎం మోదీ మాట్లాడుతూ, "ఆస్ట్రేలియాలో దేవాలయాలపై దాడులకు సంబంధించి గత కొన్ని వారాలుగా క్రమం తప్పకుండా వార్తలు వస్తుండటం విచారకరం. నేను దీనిని ప్రధానమంత్రి అల్బనీస్‌కు తెలియజేశాను. భద్రత గురించి ఆయన నాకు హామీ ఇచ్చారు. ఆస్ట్రేలియాలోని భారతీయ సమాజం శ్రేయస్సు వారికి ప్రాధాన్యతనిస్తుంది."

చైతన్యరథం
https://www.telugudesam.org/

నేపాల్ నూతన అధ్యక్షుడిగా నేపాలీ కాంగ్రెస్‌కు చెందిన రామ్‌చంద్ర పౌడెల్ గురువారం ఎన్నికయ్యారు. ప్రధాని పుష్పకమాల్ దహాల్ ప్రచండ నేతృత్వంలోని 8 పార్టీల కూటమి ఆయనకు మద్దతుగా నిలిచింది. 78 ఏళ్ల పౌడెల్‌ను నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవ్‌బా అభినందించారు.



# జిన్‌పింగ్ చేతికే పగ్గాలు

### చైనా పార్లమెంట్ ఏకగ్రీవ ఆమోదం



బీజింగ్ - చైనా అధ్యక్షుడిగా మూడోసారీ జి.జిన్‌పింగ్ ఎన్నికయ్యారు. మూడోసారీ ఐదేళ్లపాటు ఆయనకే అధ్యక్షుడిగా చైనా పార్లమెంట్ శుక్రవారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. క్జి (69) గత ఏడాది అక్టోబర్‌లో పాలక కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) ఐదేళ్లకు ఒకసారి కాంగ్రెస్ దాని నాయకుడిగా తిరిగి ఎన్నికయ్యారు. పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాత మొదటి చైనా నాయకుడయ్యారు. రెండు ఐదేళ్ల కాలానికి మించి అధికారంలో కొనసాగుతారు. గతంలో సోవియట్ యూనియన్ మనుగడలో ఉన్నప్పుడు ఉన్న ప్రచ్ఛన్నయుద్ధం పరిస్థితులు మళ్లీ అమెరికా, చైనాల మధ్య తలెత్తుతున్న నేపథ్యంలో జిన్‌పింగ్ ఎన్నిక అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. రబ్బర్ స్టాంపు పార్లమెంట్‌గా పేరొందిన చైనా శాసనసభ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పీసీ) నిర్ణయం పార్టీ నిర్ణయానికి తలొగ్గాల్సిందే! ఎన్‌పీసీ నిర్ణయాలు యాంత్రికమేగానీ స్వయంనిర్ణయాలుండవనేది బహిరంగ రహస్యం. క్జి ఎన్నిక మూడోసారనేది నామమాత్రమే అయినా జీవితకాలం ఆయనే ఆ పదవిలో ఉంటారని భావిస్తున్నారు. గత అక్టోబర్‌లో సీపీసీ ప్రధాన కార్యదర్శిగా ఆయన ఎన్నికయ్యారు. ఈ యేడాది ఎన్‌పీసీ వార్షిక సమావేశం ప్రధానమైనదిగా పరిగణించాలి. ఎందుకంటే పదేళ్లకు ఒకసారి జరిగే చైనా ప్రభుత్వ నాయకత్వ మార్పును ఇది సూచిస్తుంది. ఈ సమావేశంలో స్టేట్ కౌన్సిల్, సెంట్రల్ క్యాబినెట్‌కు అధ్యక్షత వహించే ప్రీమియర్ కూడా పాల్గొంటారు. ప్రస్తుత ప్రీమియర్ లీ కెకియాంగ్ పదవీకాలం ఈ ఏడాది ఎన్‌పీసీ సెషన్‌తో ముగుస్తుంది. ఆయన వారసుడు క్జికి సన్నిహితుడే అవుతాడని, వచ్చే శనివారమే ఆయన ఎన్నిక పూర్తికాగలదని భావిస్తున్నారు. తూర్పు ఆసియాలో ప్రముఖ శక్తిగా మారాలని చైనా ప్రయత్నిస్తున్న నేపథ్యంలో జిన్‌పింగ్ సైనిక ఆవిష్కరణలకు పిలుపునిచ్చారు. ఖర్చులు పెరుగుతున్నా మరింత సైనిక ఆవిష్కరణలకు పిలుపు నివ్వడం గమనార్హం.

## జర్మనీలో కాల్పులు: ఆరుగురు మృతి



బెర్లిన్ - హాంబర్గ్‌లోని యెహెూవాసాక్షుల రాజ్య మందిరంలో గురువారం సాయంత్రం కాల్పులు చోటుచేసుకున్నాయి. ఆరుగురు మరణించారు. ఏడుగురు వ్యక్తులు గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని పోలీసులు అంటున్నారు. ఉత్తర జర్మనీ నగరంలో ఈ సంఘటన రాత్రి 9 గంటల ప్రాంతంలో జరిగింది. స్థానిక సమయం (మధ్యాహ్నం 3 గంటల)లో చోటుచేసుకున్న ఈ ఘటనలో కాల్పులకు పాల్పడింది ఒకరా లేక మరింతమంది ఉన్నారా అన్నది తెలియరాలేదు. ఒకరికంటే ఎక్కువ మందే దుండగులుండవచ్చునని పోలీసులు తెలిపారు. భవనంలో శవమై కనిపించిన పలువురిలో షూటర్ కూడా ఉన్నారా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు అధికార ప్రతినిధి తెలిపారు. మూడు అంతస్తుల ప్రార్థనా స్థలంలో ఒక కార్యక్రమం జరుగుతున్న దిగువ అంతస్తులో చనిపోయిన. గాయపడిన వ్యక్తులను చూశారని హాంబర్గ్ పోలీసు ప్రతినిధి హెూల్గర్ వెహ్రెన్ చెప్పారు. పోలీసులు మొదట భవనంలోకి ప్రవేశించినప్పుడు పై అంతస్తులో కాల్పుల శబ్దం వినిపించింది. మేడమీద చనిపోయిన వ్యక్తిని కనుగొన్నారు. ఇది నేరస్తుడు అయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతానికి తదుపరి సమాచారం ఇవ్వలేమని ఒక ప్రతినిధి తెలిపారు. ఘటనానంతరం ఆ ప్రాంతంలో పోలీసులను పెద్దసంఖ్యలో మోహరించారు. కాల్పుల ఘటనలు అమెరికాలో తరచుగా వినిపిస్తున్నప్పటికీ జర్మనీలో వినిపించవు.

## ఎస్‌సీఓపై నిర్ణయం తీసుకోలేదు: పాక్



ఇస్లామాబాద్ - వచ్చే మే నెలలో గోవాలో జరగనున్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సమావేశానికి హాజరు కావడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ గురువారం ప్రకటించింది. వచ్చే మే నాలుగు, ఐదు తేదీల్లో రెండురోజుల పాటు గోవాలో ఎస్‌సీఓ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొనే అంశంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని, నిర్ణయం తీసుకున్న వెంటనే తెలియజేస్తామని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అన్నారు. ఈ సమావేశాలకు పాక్ విదేశాంగ మంత్రిని భారత్ ఆహ్వానించింది. ఎస్‌సీఓ ముఖ్యమైన ప్రాంతీయ సంస్థ. వివిధ రంగాల్లో దాని సభ్య దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు, సహకారాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి సంవత్సరం కార్యకలాపాల క్యాలెండర్‌ను అభివృద్ధి చేస్తుంది. ఇందులో విదేశాంగ మంత్రుల సమావేశం ఉంటుంది. ఎస్‌సీఓ సభ్య దేశాలన్నింటికీ భారత్ ఆహ్వానాలు పంపించింది. గత ఏడాది సెప్టెంబర్‌లో 9 మంది సభ్యులతో కూడిన మెగా గ్రూపింగ్‌కు భారతదేశం ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించింది. ఈ సంవత్సరం కీలక మంత్రివర్గ సమావేశాలు, శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించనుంది. పాకిస్తాన్ నుంచి సరిహద్దు తీవ్రవాద సమస్యలకు సంబంధించి రెండు దేశాల మధ్య సంబంధాలు చాలా సంవత్సరాలుగా అనిశ్చితంగా ఉన్నాయి. ఇస్లామాబాద్ ఏదైనా చర్చల కోసం భారత రాష్ట్రమైన జమ్మూ-కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని కోరుతోంది. పదేపదే ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ వేదికలపై కశ్మీర్ అంశాన్ని ప్రస్తావనకు తెస్తోంది. అనేక టెర్రరిస్టు సంస్థలకు ఆశ్రయమివ్వడమే కాకుండా వారిని భారత్‌పై దాడులకు ప్రోత్సహిస్తోంది.

## హైపర్‌సోనిక్ క్షిపణుల దాడి: తొమ్మిది మంది మృతి

కైవ్- రష్యా సరికొత్త హైపర్‌సోనిక్ క్షిపణులు సహా సంక్లిష్టమైన ఆయుధాలతో ఉక్రెయిన్‌పై భీకర వైమానిక దాడిని గురువారం పారంభించింది. బ్రయాన్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ అనుకూల సాయుధ సమూహం చేసిన చొరబాటుకు ప్రతీకారంగా రష్యా వైమానిక దాడులకు దిగింది. దీంతో కైవ్, ఇతర నగరాల్లో వారాల సాపేక్ష ప్రశాంతత ముగిసింది. ఈ దాడులకు దేశవ్యాప్తంగా కనీసం తొమ్మిది మంది మరణించారు. అనేక ప్రాంతాల్లో విద్యుత్తు నిలిచిపోయింది. మూడు ఎలక్ట్రికల్ ప్లాంట్లు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ వైమానిక దళం ప్రకారం, ఈ దాడుల్లో కిన్జాల్స్ లేదా డాగర్స్ అనే ఆరు కొత్త హైపర్సోనిక్ క్షిపణులున్నాయి. ఒక సంవత్సరం క్రితం యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఒకే తరంగంలో అత్యధికంగా వీటిని రష్యా ఉపయోగించింది. రాత్రీపగలు ప్రయోగించిన 81 క్షిపణుల్లో 47 లక్ష్యాలను ఛేధించాయని ఉక్రెయిన్ తెలిపింది. రష్యా ఇటీవలి నెలల్లో బ్యారేజీలలో సాధించిన దానికంటే ఎక్కువగా ప్రయోగించిన క్షిపణులకు దాడుల నిష్పత్తి చాలా ఎక్కువ.

## పేలుడులో తాలిబన్ గవర్నర్ మృతి



కాబూల్ - ఆఫ్ఘనిస్థాన్‌లోని బాల్ఖ్ ప్రావిన్స్‌లోని తాలిబాన్ గవర్నర్ కార్యాలయంపై గురువారం జరిగిన పేలుడులో ఆయనతో పాట మరో ఇద్దరు మరణించారని పోలీసులు తెలిపారు. గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో గవర్నర్ కార్యాలయ భవనంలోని రెండో అంతస్తులో పేలుడు సంభవించిందని, ఆ పేలుడులో గవర్నర్ మౌలావి మహ్మద్ దావూద్ ముజామిల్ మరణించారని బల్ఖ్ పోలీసు ప్రతినిధి మహ్మద్ ఆసిఫ్ వజీరి తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పసుపు పంట కోసం ఎంచుకున్న భూమిని లోతుగా దున్నుకోవాలి. ఇలా దున్నుకోవడం వల్ల నేల వదులుగా మారి పసుపుగడ్డ ఉరడానికి అనువుగా ఉంటుంది. అలాగే కలుపు విత్తనం చాలా వరకు నాశనం అవుతుంది.



# వేసవిలో దుక్కులతో పంట పొలాలకు కలిగే లాభాలివే..

వేసవిలోనే భూమిని లోతుగా దున్నడంతో వర్షాకాలంలో తొలకరి వర్షాలు పడగానే నీరు భూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా చేస్తుంది. భూమిని లోతుగా దున్నడంతో భూమిపై పొరలు కిందికి, కిందికి ఉన్న పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా మారుతుంది. భూమిలో తేమశాతం పెరిగి, భూసారం వృద్ధి చెందుతుంది. పురుగులు, తెగుళ్లు, కలుపు నివారణ చేసుకోవచ్చు. దుక్కులు దున్నేముందు పొలంలో గొర్రెలు, మేకలు, పశువుల మందలు తోలడం చేయించాలి. పొలంలో వాటి విసర్జన పదార్థాలు భూమిలో ఇంకి భూసార వృద్ధికి దోహదపడతాయి. వేసవి దుక్కులు దున్నే ముం దు పశువుల పెంటపోగు, కంపోస్టు ఎరువులు, చెరువులోని పూడిక మట్టిని వేయడంతో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుంది. పంటలు చేతికి వచ్చే ముందు ఎండు ఆకులు, చెత్త చెదారాన్ని కాల్చివేయకుండా వాటిని పొలంలోనే ఉంచి లోతుగా దుక్కులు చేయడంతో నేల పొరల్లో కలిసిపోయి ఎరువుగా మారుతుంది. తద్వారా భూసారం పెరిగి పంట కు కావాల్సిన పోషక పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి. వేసవిలో లోతుగా దున్నడంతో భూమిలో ఉన్న చీడపురుగుల గుడ్లు, లార్వాలను పక్షులు, కొంగలు, కాకులు తిని నాశనం చేస్తుంటాయి. భూమిలో ఉండే శిలీంద్ర బీజా లు మట్టిపైకి రావడంతో అధిక ఉష్ణోగ్రతతో వ్యాధి కలుగజేసే శక్తిని కోల్పోయి పంటలకు తెగుళ్లు సోకుకండా దోహదపడుతుంది. పంట లు లేని సమయంలో కలుపు మొక్కలు పెరిగి నేలలోని నీరు, పోషక పదార్థాలను గ్రహిస్తాయి. కలుపు మొక్కలు పంటల దిగుబడిని తగ్గిస్తుంటాయి. లోతుగా దున్నడంతో కలుపు మొక్కలు నేలపైకి వచ్చి అధిక ఉష్ణోగ్రతలతో నశిస్తాయి. ఫలితంగా తదుపరి పంటల సాగులో కలుపు మొక్కల తాకిడి బెడద తక్కువగా ఉంటుంది.





హెల్ప్‌డెస్క్

## సస్యరక్షణతో పసుపులో తెగుళ్లను నివారించవచ్చు

సస్యరక్షణ చర్యల్లో భాగంగా రైతులు సకాలంలో చర్యలు తీసుకుంటే దుంపకుళ్లు, మర్రాకు తెగుళ్లను నివారించవచ్చు. లీటర్ నీటికి ఒక గ్రాము మెటలాక్సిల్ ప్లస్ మాంకోజెట్ లేదా 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్‌ను కలిపి తెగులు సోకిన మొక్కలు, వాటి చుట్టూ ఉన్న మొక్కల మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరానికి 10 కిలోల ఫొరెట్ 10 గుళికలు, ఒక కిలో సైమాక్సోనిల్ ప్లస్ మాంకోజెట్ పొడి, తగినంత యూరియా కలిపి పంట మొత్తం చల్లాలి. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనల పాటిస్తూ అవసరమైన మందులను వినియోగించాలని వ్యవసాయ నిపుణులు తెలుపుతున్నారు.

కోళ్ల పెంపకం

## పెరటి కోళ్లను పొట్టనబెట్టుకునే 'ఫౌల్ టైఫాయిడ్'

పెరటి కోళ్లతోపాటు ఫారం కోళ్లలోనూ అధిక మరణాలు కలిగించే వ్యాధి 'ఫౌల్ టైఫాయిడ్'. సాల్మోనెల్లా గాలిసేరియం అనే బ్యాక్టీరియా ద్వారా ఇది వ్యాపిస్తుంది. వ్యాధి సోకి చనిపోయిన కోళ్లలో 3 నెలల వరకు బ్యాక్టీరియా జీవించే ఉంటుంది. నీళ్లు, దాణా, పాత్రలు కలుషితమైతే ఈ వ్యాధి ప్రబలుతుంది. వ్యాధికి గురైన కోళ్లలో రక్తహీనత వచ్చి, బక్క చిక్కిపోతాయి. ఈకలు రాలిపోతాయి. వ్యాధికి గురైన కోళ్లు, చనిపోయిన పిల్లలు, ఈగల ద్వారా ఒకదాని నుంచి మరో దానికి వ్యాప్తి చెందుతుంది. వ్యాధికి గురైన కోళ్లకు యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష చేసి దానికి సరిపోయే యాంటీ బయాటిక్ ఔషధాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. 'పుల్లోరం' వ్యాధికి ఉపయోగించే ఔషధాలను కూడా ఉపయోగించవచ్చు.



పంట ధరలు

| | |
|---|---|
| ఉల్లిపాయలు.....40 | బంగాళాదుంప.....55 |
| టమోటా..... 51 | క్యాబేజీ.....72 |
| పచ్చిమిరపకాయలు.....57 | అల్లం.....77 |
| బీట్‌రూట్..... 70 | వంకాయలు.....45 |
| క్యారెట్..... 100 | క్యాబేజీ.....72 |
| | వెల్లుల్లి.....70 |

## సోలార్ లైట్లతో చీడ పురుగులకు చెక్


సోలార్ లైట్ల వినియోగంతో రైతులతోపాటు వినియోగదారులు కూడా లాభపడుతున్నారు. ఐదెకరాల్లో మిర్చి పంటకు పురుగుల మందు కొట్టడానికి సుమారు రూ. 25 వేలు ఖర్చు చేయాల్సి వస్తున్నది. మోతాదుకు మించి రసాయన మందుల వినియోగం వల్ల భూసారంపై ప్రభావం చూపుతున్నది. ఈ సమస్యలకు చెక్ పెడుతూ.. సోలార్ లైట్ల వినియోగం వల్ల రూ. 20 వేల దాకా ఖర్చు తగ్గుతున్నది. వినియోగదారులకూ రసాయన మందులు వాడని ఉత్పత్తులు అందుతున్నాయి. దీంతో ఇతర రైతులు కూడా తమ చేలలో సోలార్ లైట్లు పెట్టుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. మారుమూల ప్రాంతమైన వెంకటాపురం మండల రైతులు అధునాతన పద్ధతుల ద్వారా మిర్చి సాగు చేస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారని అధికారులు అభినందిస్తున్నారు.



## చిత్రం

'నాటు నాటు' పాటకు ఖచ్చితంగా ఆస్కార్ వస్తుందని నమ్ముతున్నా. రెడ్ కార్పెట్‌పై నడిచేది మేము కాదని, యావత్ భారతదేశం. ఆస్కార్ వేడుకల్లో పాల్గొంటున్నప్పుడు మా గుండెల్లో మా దేశాన్ని మోయబోతున్నాం. అందుకు మేము గర్వంగా ఫీల్ అవుతాం -ఎన్టీఆర్





**18** ఎన్టీఆర్30 సినిమా ముహూర్తపు కార్యక్రమాలు మార్చి 18న గ్రాండ్‌గా జరుగనున్నట్లు తెలుస్తుంది.



### 'వరుణ్‌ధావన్ అలా మాట్లాడతాడని ఊహించలేదు

తన వ్యక్తిగత విషయాల్ని రియాల్టీషోలో ప్రస్తావించడం మంచి పద్ధతి కాదని బాలీవుడ్ హీరో వరుణ్‌ధావన్ వ్యవహార శైలిపై కృతిసనన్‌అసంతృప్తి వ్యక్తం చేసింది. 'కృతి ఓ వ్యక్తి ప్రేమలో ఉంది. అతనో పాన్ ఇండియా హీరో. ప్రస్తుతం అతను హైదరాబాద్ షూట్‌లో పాల్గొంటున్నాడు' అంటూ కొన్ని నెలల క్రితం ఓ రియాల్టీషోలో ప్రభాస్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు వరుణ్‌ధావన్. ఆయన మాటలతో ప్రభాస్, కృతిసనన్ మధ్య ప్రేమ వ్యవహారం ఉందనే వార్తలు హాట్‌టాపిక్‌గా మారాయి. అయితే ఈ విషయం గురించి కృతిసనన్ అప్పుడే వివరణ ఇచ్చింది. ప్రభాస్ మంచి మిత్రుడని స్పష్టం చేసింది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో వరుణ్‌ధావన్ మాటలు తనను ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేసింది కృతిసనన్. ఆమె మాట్లాడుతూ 'వరుణ్‌ధావన్ అలా మాట్లాడతాడని అస్సలు ఊహించలేదు. ప్రభాస్‌కు ఫోన్‌లో ఈ విషయాన్ని చెప్పినప్పుడు ఆయన కూడా 'వరుణ్ అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చింది' అంటూ ఆశ్చర్యపోయారు' అని కృతిసనన్ చెప్పుకొచ్చింది.



### ఒక్క పాట కోసం రూ.10కోట్లతో భారీ సెట్

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. రాజకీయ, సామాజికాంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు 'సీఈఓ' అనే టైటిల్‌ను ఖరారు చేయొచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ఈ నెలాఖరులో పదికోట్ల వ్యయంతో హైదరాబాద్‌లో భారీసెట్‌లో ఓ పాటను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. ప్రభుదేవా నృత్య దర్శకత్వం వహించనున్న ఈ పాట సినిమాకు ప్రధానాకర్షణగా నిలుస్తుందని చెబుతున్నారు. మార్చి 27న రామ్‌చరణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టైటిల్, ఫస్ట్‌లుక్ అనౌన్స్ చేస్తారని సమాచారం.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి వన్డే మ్యాచ్ మార్చి 17వ తేదీ నుంచి జరగనుంది.



### ఐసీసీ టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్ టాప్‌లో అశ్విన్, అండర్సన్

ఐసీసీ టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఇంగ్లండ్ ఫాస్ట్‌బౌలర్ జేమ్స్ అండర్సన్ అగ్రస్థానాన్ని పంచుకున్నారు. గత వారం నంబర్ వన్ ర్యాంకింగ్‌ను కైవసం చేసుకున్న అశ్విన్ ఈ వారం ఆరు ర్యాంకింగ్ పాయింట్లు కోల్పోయినా అగ్రస్థానాన్ని మాత్రం అండర్సన్‌తో కలిసి పంచుకున్నాడు. ఇరువురూ 859 పాయింట్లతో సమానంగా ఉన్నారు. కాగా పాట్ కమిన్స్ (849), కగిసో రబాడ(807), నాథన్ లియాన్(769) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు.

**ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు**

గుజరాత్ x ఢిల్లీ
(సా.7.30 నుంచి)

# భారీ స్కోరు దిశగా ఆస్ట్రేలియా



బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో నాలుగు టెస్టుల సిరీస్‌లో చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లో జరుగుతోంది. ఓ వైపు స్వల్ప వ్యవధిలో వికెట్లు పడినా ఏ మాత్రం తగ్గకుండా ఆస్ట్రేలియా భారీ స్కోర్ దిశగా వెళ్తోంది. నాలుగవ టెస్టు రెండవ రోజు ఖవాజా, గ్రీన్‌లు ధీటుగా భారత బౌలర్లను ఎదుర్కొంటున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటికే ఆస్ట్రేలియా 400 పరుగుల స్కోర్‌ను దాటేసింది. 7లుగు వికెట్లను ఆ జట్టు కోల్పోయింది. ఖవాజా, గ్రీన్ మధ్య భారీ భాగస్వామ్యం నెలకొంది. టీ బ్రేక్ సమయానికి ఖవాజా 180 పరుగులతో డబుల్ సెంచరీకి చేరువలో ఉన్నాడు. అలాగే ఆస్ట్రేలియా 409 పరుగుల భారీ స్కోరుతో 7 వికెట్లు కోల్పోగా ఖవాజా, నాథన్ లియాన్ క్రీజులో ఉన్నాడు. భారత్ బౌలర్లు వికెట్లు తీయడానికి కష్టపడుతున్నారు. ఆసీస్ బ్యాటర్లు స్వేచ్ఛగా పరుగులు సాధిస్తున్నారు. ఇదిలా ఉండగా స్పిన్నర్ అశ్విన్‌ఒ కే ఓవర్‌లో రెండు వికెట్లు తీశాడు. సెంచరీ కొట్టిన గ్రీన్, కీపర్ క్యారీ వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆసీస్‌తో జరుగుతున్న నాలుగవ టెస్టు రెండో రోజు రెండో సెషన్‌లో ఇండియాకు బ్రేక్ వచ్చింది. అశ్విన్ వేసిన 34వ ఓవర్‌లో ఆ రెండు వికెట్లు పడ్డాయి. గ్రీన్ 114 రన్స్‌కు, అలెక్స్ క్యారీ డకౌట్ అయ్యారు. క్రీజులో పాతుకుపోయేందుకు ప్రయత్నిస్తున్న నాథన్‌ను, డబుల్ సెంచరీకి చేరువులో ఉన్న ఖవాజాను అవుట్ చేస్తే తప్ప ఇప్పటికే భారీ స్కోరు దిశగా వెళ్తున్న ఆస్ట్రేలియాకు అడ్డుకట్ట వేయలేరు.

# ఇంటింటా తెలుగుదేశం రెపరెపలు



- 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో, 58 అసెంబ్లీ నియోజకవర్గాలలో.. కదం తొక్కుతున్న టీడీపీ శ్రేణులు
- సభ్యత్వ నమోదు వేగవంతం

తెలంగాణ వ్యాప్తంగా పసుపు జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం పల్లెలను, పట్టణాలను తాకుతోంది. పార్టీ అగ్ర నేతలు మొదలు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పార్టీ శ్రేణులు మొత్తం ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటోంది. దీంతో నేడు తెలంగాణ ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం గురించే చెప్పుకుంటున్నారు. అందుకు తగినట్టుగానే, తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుతో పార్టీ శ్రేణులు యావత్తు కదలుతోంది. ఈ కార్యక్రమాన్ని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన నాడు మొదటి రోజు రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకే పరిమితమైన ఇంటింటికీ తెలుగుదేశం రోజురోజుకూ ఊపందుకుంటోంది. తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, గురువారం నాటికి 58 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతోంది. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 13 పార్లమెంటు నియోజకర్గాలలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు విజయవంతంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ చేసిన మంచి పనులను వివరించి మరలా వారి ఆశీర్వాదం పొందాలని తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ దిశలో తెలంగాణ అంతటా కదం తొక్కాలన్న కాసాని పిలుపును అందుకుని జోరు పెంచారు.

# టిడిపి హయాంలో అన్ని వర్గాల అభివృద్ధి



మునుగోడుతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలను తాగునీరుగా ఇచ్చిన ఘనత టీడీపీ దేనని టీడీపీ నేత ఐలయ్య యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. చండూర్ మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు . చండూరు పట్టణంలో పార్టీ జెండా ఎగరవేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రధాన కూడల్లో ర్యాలీ నిర్వహించి ఇల్లు ఇల్లు తిరిగి తెలుగు మహిళలు బొట్టు పెట్టి నాయకులు తెలుగుదేశం పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం తర్వాతనే అన్ని వర్గాల పేధ ప్రజలకు న్యాయం చేసిందని, వృద్ధాప్య పెన్షన్ పక్కా గృహాల నిర్మాణం ఉచిత విద్యుత్ రెండు రూపాయల కిలో బియ్యం లాంటి పథకాలు మొట్టమొదటిగా దేశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ హయాంలో ఎన్టీఆర్ చేసినవే నని గుర్తు చేశారు. బీసీలకు మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించి తెలంగాణ ప్రాంతంలో ఆత్మ గౌరవంగా జీవించే విధంగా చేసిన పార్టీ టిడిపి అన్నారు.

# నాగార్జునసాగర్‌లో ఇంటింటికి తెలుగుదేశం



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమములో గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయుట కొరకు జరుకు కార్యక్రమంలో భాగముగా ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలో పులిచెర్ల గ్రామ పరిధిలో గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్ప అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు కొట్టే శ్రీనివాస్ యాదవ్ అనుముల మండల పార్టీ అధ్యక్షులు ఉడుతూరి నరసింహారెడ్డి నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు మంద తిరుపతయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కన్నా రమణారెడ్డి తెలుగు రైతు ఉపాధ్యక్షులు ముత్తారెడ్డి తెలుగు యువత ఉపాధ్యక్షులు ముహూర్తాల శంకర్ గౌడ్ పులిచెర్ల గ్రామ సీనియర్ నాయకులు గుజ్జ చెన్నారెడ్డి బొడ్డుపల్లి వెంకటయ్య గడ్డంపల్లి నర్సిరెడ్డి బాలగోని ఈ దయ గుండాల లింగయ్య మాలే లక్ష్మారెడ్డి సోపూరి వెంకటయ్య ఎం.డి జాన్ ఎస్కే సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



కే పి హెచ్ బి 11వ డివిజన్ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కే పి హెచ్ బి ఫేజ్-1 లో టిడిపి అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర నాయకురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అన్నే శాస్త్రి, ఉమ చిరుమామిళ్ళ, సుబ్బారావు, కిషోర్ కేతినేని, పూర్ణ, కాకర్ల గోపికృష్ణ, జీవన్ చౌదరి, సందీప్.



మధిర నియోజకవర్గం గోవిందపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథ, బోనకల్ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు భాగం. రమేష్ , మైనేని. రవికుమార్, మరీదు. బరకయ్య, మందా. నరేంద్ర,గ్రామ నాయకులు కావూరి. జనార్ధనరావు, కావూరి. శంకరరావు, బొబ్బిళ్ల. తిరుపతిరావు, మేడేపల్లి. కోటేశ్వరరావు, వడ్డెబోయిన. సాయి బొబ్బిళ్ల. వెంకయ్య సాలె. సుందరరావు ,అనుబోతు. వెంకటనారాయణ, పొట్టపెంజర. చిన్నజమలయ్య తదితరులు.



తెలంగాణా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు వికారాబాద్ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ పి దివాకర్ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ వేంకటేశం అధ్యక్షతన ధారుర్ మండలంలో అంపల్లి దోర్నాల గురుదోట్ల గ్రామంలో ఇంటి ఇంటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు జి సుభాష్ యాదవ్ హాజరు కావడం జరిగింది.



రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం మేరకు నర్సాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వెంకటరమణ ఆధ్వర్యంలోని నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని మాసాయిపేట మండలం రామంతపూర్ తాండలో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు తెలియజేసారు. గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.